గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
శుక్రవారం - 02 - ఆగస్టు - 2024

## రిజర్వేషన్ల పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు హర్షణీయం మోకాళ్ళ శ్రీనివాసరావు రాష్ట్ర అధ్యక్షులు టి జి - ఏటిఎఫ్



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీంకోర్టు సంచలన తీర్పు, వర్గీకరణ సమర్ధనీయం. ఎందు కంటే విద్య, ఉద్యోగ లో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ అవసరమని జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వం లోని ఏడుగురు సభ్యుల ధర్మాసనం వెలువరించడం హర్షణీయం. ముఖ్యముగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎస్టీ వర్గీకరణ అవసరమని 1996 లో ఉద్యమం ఉధృతం చేస్తాం. కాబట్టి తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ వర్గీకరణ సామాజిక బాధ్యతగా గుర్తించి ఆదిశగా ప్రక్రియ ప్రారంభించాలని టీజీ - ఏటీఎఫ్ గా డిమాండు చేయడం జరిగింది. దీని వల్ల ఆదివాసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ తెలంగాణవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.

## చట్టాలపై అవగాహన పెంచుకోవాలి...





కురవి (గౌతమ్ న్యూస్): కురవి మండల కేంద్రం లో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో జరిగిన చట్టాలపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మహబూబాబాద్ జిల్లాఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్. విద్యార్థులు లను ఉద్దేశించి బాల్యం నుంచే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. కురవి పరిధిలో ఉన్న ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ లో బుధవారం రోజు న్యాయ చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ తో పాటు ఎస్పీ సార్ మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో చదువుతోనే ఏదైనా సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, విద్యాహక్కు చట్టం, లైంగిక వేధింపులు, బాలకార్మిక నిషేధ చట్టం, బాల్య వివాహాలు, పోక్సోచట్టం, వరకట్న నిషేధ చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. యువత మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పిల్లలను చెడు అలవాట్లకు దూరంగా ఉంచాలన్నారు. విద్యార్థులపై నిఘా ఉంచాలని, పిల్లలు ఉన్నత చదువులు చదివి భవిష్యత్‌లో ఉన్నతస్థాయికి చేరుకోవాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతిరావు, మహబూబాబాద్ రూరల్ సిఐ సర్వయ్య, కురవి ఎస్ఐ గోపి, విద్యాలయసిబ్బంది, విద్యార్థులు.

## చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





నందిగామ (గౌతమ్ న్యూస్): ఎన్టీఆర్ జిల్లా, నందిగామ నియోజకవర్గం వేకువజాము నుంచి ప్రారంభమైన పింఛన్ల పంపిణి కార్యక్రమం ఇవాళ ఉదయం నుంచే ఎన్‌టీఆర్ సామాజిక భరోసా ఫించన్ల పంపిణి కార్యక్రమం ప్రారంభమైంది. ఎన్టీఆర్ జిల్లా, చందర్లపాడు, నందిగామ పట్టణం రూరల్, కంచికచర్ల, వీరులపాడు మండలాల్లో సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది ఉదయం 5 గంటల నుంచే నియోజకవర్గం అంతటా పింఛన్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది లబ్ధిదారుల ఇంటి వద్దనే ఎమ్మెల్యే, కూటమి శ్రేణులు, అధికారులు పింఛన్లు పంపిణీ చేస్తున్నారు కాగా, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ చేశారు

## మాదకద్రవ్యాలు గంజాయి విక్రయాలపై గట్టి నిఘా!!

### నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాస్ యాదవ్!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): మాదకద్రవ్యాల నియంత్రణ కోసం గంజాయి విక్రయాల పట్ల కఠిన నిర్ణయాలు చర్యలు ఉంటాయని నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ అన్నారు, ఈ మధ్యకాలంలో గంజాయి విక్రయాలు జరుగుతున్న నేపథ్యంలో పోలీసులు ఎప్పటికప్పుడు నిఘా పెట్టి అరికట్టడం జరుగుతుందని ఆయన అన్నారు, డ్రగ్స్ కు బానిసై





యువత చెడు మార్గంలో పయనించడం మంచిది కాదని ప్రతి క్షణం డ్రగ్స్ మత్తు పదార్థాల విక్రయాల పట్ల పోలీస్ శాఖ నిర్విరామంగా కృషి చేస్తుందని ఎవరైనా మత్తు పదార్థాలు విక్రయించిన కొనుగోలు చేసిన జైలు శిక్షలు తప్పవని ఆయన హెచ్చరించారు, చిన్ననాటి నుంచి యువత చెడు మార్గంలో పయనించకుండా ఉన్నత చదువులపై శ్రద్ధ పెట్టి ముందుకు సాగాలని తమ భవిష్యత్తును తమ తల్లిదండ్రుల జీవితాలను వినాశనం చేయకుండా యువత సన్మార్గంలో పయనించాలని ప్రతి ఒక్కరికి చెప్పవలసిన యువకులు డ్రగ్స్ గంజాయికి స్వస్తి పలకాలని డిఎస్పీ పిలుపునిచ్చారు, మాదకద్రవ్యాలను నియంత్రణ కోసం పోలీసులు చేస్తున్న కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన ఈ సందర్భంగా పిలుపునిచ్చారు,

## తల్లి పాల వారోత్సవాలు




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ఆగష్టు 1 నుండి 7 వరకు తల్లి పాలు వారోత్సవాలు సందర్భంగా ముత్యాలంపాడ్ ఎక్స రోడ్ మరియు సులానగర్ అంగన్వాడీ కేంద్రం లో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, ఉరి పెద్దలు హాజరు ఐయ్యారు. సెక్టార్ సూపర్వైజర్ బి. నిర్మల్, తల్లులు ను ఉదేశించి తల్లి పాలు ఇవ్వడం వలన లాభాలు తెలియజేశారు. ప్రసవం ఐనావెంటనే బిడ్డకు ముర్రు పాలు ఇవ్వాలని తెలిపారు. ఈ పాలలో వ్యాధి నిరోధక శక్తి ఉండును. తల్లి బిడ్డకు ముర్రు పాలు ఇవ్వడం వలన ఇద్దరి మధ్యన ప్రేమ అనురాగాలు పెరుగును. ఐసిడిఎస్ ప్రాజెక్ట్ ఆఫీసర్ సీడీపీఓ తార, సర్కిల్ సూపర్ వైజర్ బి. నిర్మల్, ఏ డబ్ల్యు టీ, ఏ వెల్ఫేర్ పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పు!!

### తెలంగాణలో మాదిగల ఆనందోత్సవాలు!! ఫలించిన మందకృష్ణ ఉద్యమం!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టు చారిత్రక తీర్పును వెల్లడిచ్చింది, సుదీర్ఘ కాలం నుంచి పెండింగ్లో ఉన్న ఎస్సీ వర్గీకరణ రాష్ట్రాలకు అవకాశం అవకాశం ఇవ్వాలని సర్వోన్నత న్యాయస్థానం తమ తీర్పులో వెల్లడించింది, జస్టిస్ చంద్ర చూడు నేతృతంలో ఏడుగురు న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పు వెల్లడించింది, ఎస్సీ ఎస్టీ వర్గీకరణ పై సుప్రీంకోర్టులో ఈ సంవత్సరం ఫిబ్రవరిలో మూడు రోజులపాటు విచారణ చేసిన సర్వోన్నత న్యాయస్థానం ఫిబ్రవరి 8న తీర్పును రిజర్వ్ చేసింది అట్టి తీర్పును 6,1 నిష్పత్తిలో గురువారం వెల్లడించడం పట్ల



shutterstock.com · 2213454539

తెలంగాణ వ్యాప్తంగా మాదిగ జాతిలో ఆనంద ఉత్సవాలకు అంతులేకుండ పోయింది దీనివల్ల ఎస్సీ ఎస్టీ లోని వెనుకబడిన కులాలకు లబ్ధిక్ చేపడుతుందని ఈ సందర్భంగా న్యాయస్థానం అభిప్రాయపడింది, వర్గీకరణతో ఆర్టికల్ 14 లోని సమానత్వ హక్కుకు ఏమాత్రం భంగం వాటిల్లదని వర్గీకరణ అనేది ఆర్టికల్ 15 16 లో వర్గీకరణ ను వ్యతిరేకించే అంశాలు ఏమీ లేవని నేస్తానం తమ తీర్పులో స్పష్టంగా పేర్కొన్నది, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత 27 సంవత్సరాల కాలం క్రితం దళితుల వర్గీకరణ కోసం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 1994లో ప్రకాశం జిల్లా ఈదుముడి గ్రామంలో 20 మంది యువకులతో ఏర్పడిన ఉద్యమం రాను రాను దేశ రాజకీయాల లో కీలక ఘట్టంగా మారింది, మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వెనుకబడ్డ ఎస్సీలకు జనాభా దామాషా ప్రకారం ఏబిసిడి వర్గీకరణ జరగాలని ఎన్నో సంవత్సరాల ఉద్యమాలు చేపడుతున్నప్పటికీ కేంద్రంలో రాష్ట్రంలో గత పాలక ప్రభుత్వాలు దళితులను ఓటు బ్యాంకుగా వాడుకొని వదిలిపెట్టారని ఇలాంటి




నేపథ్యంలో ఇటీవల జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో ఎమ్మార్పీఎస్ ఉద్యమ నాయకుడు దళిత బాంధవుడు మందకృష్ణ మాదిగ కేంద్రంలో భారతీయ జనతా పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ పార్లమెంటు ఎన్నికల్లో యావత్తు తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ జాతి ని జాగృతం చేసి బిజెపి పార్టీ అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేశారు, తమ దళిత బిడ్డలకు జరుగుతున్న అన్యాయాన్ని సహించలేక ఆయన ఎన్నో



సంవత్సరాల నుంచి ఆమరణ నిరాహార దీక్షతోపాటు ధర్నాలు రాస్తారోకోలు దిబ్బందాలు ఒంటి అనేక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించారు, జనాభాలో 70% జనాభా గలిగిన మాదిగలకు ఉప కులాలలో 10 శాతం రిజర్వేషన్ మాత్రమే అమరవుతుందని 30% ఉన్న మాలలకు రిజర్వేషన్లు 90% రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని, ఉద్దేశంతో మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని జీర్ణించుకోలేక ఆయన ఉద్యమ బాట పట్టారు ఆయన ఉద్యమానికి

డోలు దెబ్బ, చాకిరేవు దెబ్బ, తుడుం దెబ్బ, మొదలైన పేర్లతో దండోరా ఉద్యమానికి స్ఫూర్తినిచ్చాయి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బలమైన ఉద్యమ సంస్థ గా రాను రాను మానవ హక్కుల దండోర గా ఎమ్మార్పీఎస్ గుర్తింపు పొందింది పది ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర విభజన తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత



ముఖ్యమంత్రిగా కే చంద్రశేఖర రావు పది సంవత్సరాల పార్టీ రాష్ట్రాన్ని పరిపాలించినప్పటికీ మాదిగల న్యాయమైన కోరికలు డిమాండ్లను పరిష్కరించడంలో అప్పటి ముఖ్యమంత్రులు దళితుల ఆత్మగౌరవం దెబ్బ తీసే విధంగా చట్టసభలో రిజర్వేషన్ల బిల్లు పెట్టకుండా కుంటి సాకులు చెప్పి కాలయాపన గడిపారు, మాదిగల సమస్యల తోపాటు మందకృష్ణ మాదిగ చిన్న పిల్లలకు గుండె ఆపరేషన్లు, వికలాంగుల సమస్యలు హక్కులపై అనేక పోరాటాలు నిర్వహించారు, ఇలాంటి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు దళిత దండోరా ఉద్యమ నాయకులు మందకృష్ణ మాదిగ సుదీర్ఘకాలం పోరాట ఫలితమే రిజర్వేషన్లకు సుప్రీంకోర్టు తీర్పు అభినందనీయమని ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ నాయకులు భాగోగ్వేదానికి గురయ్యారు, తమ జాతికి జరుగుతున్న అవమానం తీరని నష్టం పట్ల మాదిగల ఉద్యమాల కు సుప్రీంకోర్టు న్యాయం చేసిందని తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలు ఎంఆర్పిఎస్ నాయకులు పలువురు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు,

# నాగర్ కర్నూల్ లో గంజాయి కలకలం!!

### నల్లమల్లలో రహస్య ప్రాంతాల్లో గంజాయి తోటలు!! మాటకద్రవ్యాల పై నాగర్ కర్నూల్ డీఎస్పీ ఉక్కు పాదం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): గత కొంతకాలం నుంచి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గంజాయి అమ్మకాలు చాప కింద నీరు లాగా కొనసాగుతున్నాయి, ఇప్పటికి రెండుసార్లు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది,ఈ విషయం పట్ల నాగర్ కర్నూల్ డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ ఉక్కు పాదం మోపారు, ఇటీవల నాగర్ కర్నూల్ బస్టాండ్ లో గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్న విషయం మరచిపోక ముందే మళ్ళీ తిరిగి నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో గంజాయి ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తుంది ఈ విషయం పట్ల డిఎస్పి రంగ ప్రవేశం చేసి గంజాయి విక్రయాలతో పాటు మాదకద్రవ్యాల పైన ప్రత్యేక నిఘ పెట్టి నియంత్రణించడంలో శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నట్లు తెలిసింది, నల్లమల్ల అటవీ ప్రాంతం సమీపము లో ఉన్న నాగర్ కర్నూల్ తో పాటు, కొల్లాపూర్ ,అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గం కూడా గంజాయి రాష్ట్రంగా గుట్టు చప్పుడు కాకుండా విక్రయాలు కొనసాగుతున్నట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలుస్తుంది, దీనికి ప్రధాన కారణం నాగర్కర్నూల్ జిల్లా లోని పై నియోజకవర్గాలు నల్లమల్ల అటవీ ప్రాంత సమీపంలో ఉండడం నల్లమల్లలో జీవిస్తున్న గిరి పుత్రులు, చెంచులు, గిరిజనులు నల్లమల్ల అడవులలో గంజాయి సాగు విక్రయిస్తూ ఉపాధి పొందుతూ జీవనోపాధి కోసం పాటుపడుతున్నట్లు తెలుస్తుంది, మాదకద్రవ్యాలలో వివిధ రకాలు ఉంటాయని అందులో నల్లమందు, మార్ఫిను, హెరాయిన్,చరస్, మరి జువాన, కో కాయిన్, ఎల్ ఎస్ డి మొదలైన ముఖ్యమైన మదకద్రవ్యాలు నల్ల బజార్ లో విక్రయిస్తున్నట్లు ప్రజలు ఆరోపిస్తున్నారు, మాదకద్రగాల నిరోధించేందుకు భారత ప్రభుత్వం నార్కోటిక్స్ డ్రగ్స్ అండ్ సైకో ట్రాఫిక్ సబ్స నన్స్ చట్టం ప్రవేశపెట్టినప్పటికీ ఇప్పటివరకు ఎన్ని చట్టాలు ఉన్నా మాదకద్రవ్యాల నియంత్రణ అదుపు కావడం లేదని ఆరోపణలు వస్తున్నాయి, ఏదో ఒకచోట గంజాయి మదకద్రవ్యాలు విక్రయిస్తున్నట్లు పట్టుబడినట్లు రోజుకు ఒక విషయం తెలుగులోకి వస్తుంది గంజాయి మాటున యువత బలైపోతున్నారు, గంజాయి తో పాటు కొత్త పద్ధతిలో చాక్లెట్ ఆయిలు రూపంలో మత్తు పదార్థాలను వివిధ కిరణా షాపులలో విక్రయిస్తున్నారని కూడా తెలుస్తుంది, మాదకద్రవ్యాల వాడకం వల్ల మనిషి జీవన విధానంపై తీవ్ర ప్రభావం చూపుతూ మానవుని జీవితానికి పేరు ముప్పుగా వాటిల్లుతుంది, జూన్ 26న అంతర్జాతీయ మాదకద్రవ్యాల దినోత్సవాన్ని రాష్ట్రవ్యాప్తంగా మొక్కుబడిగా చేపట్టి అధికార యంత్రాంగం చేతులు దులుపుకున్నదాని విమర్శలు వస్తున్నాయి, మాదకద్రవ్యాలను నియంత్రణ కోసం నార్కోటిక్స్ కంట్రోల్ నిషేధించడానికి బ్యూరో సమస్యలు కృషి చేస్తున్నప్పటికీ ఫలితం శూన్యం, 2019లో నార్కోటిక్స్ ఆర్డినేషన్ సెంటర్ ను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేసింది, ఆ తర్వాత రాష్ట్రాలలో వివిధ విభాగంలో యాంటీ నార్కోటిక్స్ టాస్కోర్స్ సెంటర్లు ఏర్పాటు చేశారు, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం ఎంత ప్రయత్నించినా యుదేక్షగా విక్రయాలు కొనసాగుతున్నాయి, మాదకద్రవ్యాల మూలంగా మానవ శరీరానికి మిక్కిలి హాని కలిగించే మత్తు పదార్థం దాని డ్రగ్స్ అని కూడా అంటారు, ప్రమాదకరమైన వ్యసనం నేటి సమాజంలో యువత దారి మళ్లించి చెడు మార్గాల్లో నడిపించే దురావాలని ఈ మాదకద్రవ్యాల వినియోగం తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ధూమపానం మద్యపానం



వంటి వ్యసనాల కన్నా మాదకద్రవ్యాలు తీవ్ర ప్రభావానికి చూపిస్తున్నప్పటికీ యువత మత్తు వదలకుండా నిద్ర మత్తులో ఏ సమయంలో ఏం చేస్తున్నారో అర్థం కాని పరిస్థితుల్లో ఇప్పటికీ వివిధ ప్రాంతాలలో రోడ్ల పైన వీరంగం చేస్తున్నా కూడా పట్టించుకునే నాధుడు లేదని విమర్శలు వస్తున్నాయి, ముఖ్యంగా సిగరెట్ లో గంజాయి కలుపుకొని టీ పాయింట్ల దగ్గర 20 సంవత్సరాలు కూడా నిండని యువత సిగరెట్లు గంజాయిని కలుపుకొని సేవిస్తున్నారని ఈ విషయంపై పోలీసులు నాగర్ కర్నూల్ ,వనపర్తి, కొల్లాపూర్, అచ్చంపేట, కల్వకుర్తి నియోజకవర్గం అధికంగా గంజాయి సేవిస్తున్నట్లు సమాచారం, రక్ష సేవించిన యువకులకు డ్రగ్స్ అడిక్షన్ కేంద్రాల లో మానసిక వైద్య ద్వారా చికిత్సలు అందించేందుకు అవగాహన సతస్సులు ఏర్పాటు చేయాలని, పోలీసులు, సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు, అటవీ శాఖ అధికారులు, దీనిపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకొని డ్రగ్స్ నిర్మూలన కోసం నిరంతరం కృషి చేయాలని గంజాయి విక్రయాలను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు,

## కల్వకోల్ లో కార్గో సేవలు!!

### మారుమూల ప్రాంతాలకు విస్తరించిన ఆర్టీసీ సేవలు!!




నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నాగర్ కర్నూల్ జిల్లా పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం కల్వకోల్ గ్రామంలోని బస్టాండ్ అతి సమీపంలో లాజిస్టిక్స్ (కార్గో) సేవలు ప్రారంభమయ్యాయి ఇక నుండి కల్వకోల్ గ్రామ సమీపంలోని కొండ్రావుపల్లి, చిన్నపురావుపల్లి, కుడికిల్ల, తదితర గ్రామాల ప్రజలు ఈ సేవలను ఉపయోగించుకోవాలని కార్గో సెంటర్ నిర్వాహకులు ఈశ్వర్ తెలిపారు, అంతేకాక మంచి లాభాలతో ప్రోత్సహించబడిన తెలంగాణ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ బుధవారం ఆర్టీసీ కార్గో పార్శిల్ సర్వీస్‌ను కల్వకోల్ గ్రామం లో అభినందనీయమని ఆ గ్రామ ప్రజలు అన్నారు, దీని లక్ష్యం తక్కువ సమయంలో వారి గమ్యస్థానాలకు పార్సెల్‌లను డెలివరీ చేయడం. ఈ సేవలు తెలంగాణ, రాష్ట్రం తో పాటు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర లోని అన్ని జిల్లాల్లో అందుబాటులో ఉంటాయని తెలిపారు . "మధ్యాహ్నం 12 గంటలలోపు పార్శిల్ బుకింగ్ చేస్తే అదే రోజు రాత్రి 9 గంటలకు అది గమ్యస్థానానికి చేరుకుంటుంది. అనంతరం ఆర్టీసీ అధికారులు కల్వకోల్ గ్రామంలోని పలు వ్యాపార దుకాణదారులు దగ్గరికి వెళ్లి కార్గో సేవల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో మహబూబ్‌నగర్ రీజియన్ సేల్స్ టీం ఎన్, శరత్, ఎండి.మసూద్, ఏజెంట్ ఈశ్వర్ ఆ గ్రామానికి చెందిన వెంకటస్వామి, పెద్ద బాలయ్య , చిన బాలయ్య, పుల్లయ్య మరియు సుదర్శన్, పుట్ట ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాల వారోత్సవాలను విజయవంతం చేయండి

### జిల్లా కలెక్టర్ జితిష్ .వి పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం స్థానిక సమీకృత జిల్లా కలెక్టరేట్ నందు జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జీతేష్ వి.పాటిల్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత వివరించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని తెలిపారు. అదేవిధంగా మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు ఆరోగ్య శాఖ సమన్వయంతో తల్లిపాల సంస్కృతి వలన తల్లులకు మరియు పిల్లలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కలిగించాలని, బిడ్డ పుట్టిన మొదటి గంటలోనే తల్లిపాలు ప్రారంభించడం, మొదటి ఆరు నెలలు వయసు వరకు తల్లిపాలు మాత్రమే ఇప్పించడం, ఆరు నెలల మీదట అనుబంధ కుటుంబ ఆహారం అదనంగా ప్రారంభించడం, తల్లిపాలు రెండు సంవత్సరాల వయసు వరకు లేదా వీలైనంత ఎక్కువ కాలం ఇప్పించడం మరియు సరైన పోషణ విధానం పై వారికి వివరించాలని పేర్కొన్నారు. ఆగస్టు మొదటి వారంలో నిర్వహించే ఈ అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాలను క్షేత్రస్థాయిలో షెడ్యూల్ ప్రకారం నిర్వహించి మెరుగైన ఫలితాలు రాబట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిని వేల్పుల విజేత, పోషణ అభియాన్ జిల్లా సమన్వయకర్త పొనుగోటి సంపత్, జిల్లా ప్రాజెక్ట్ అసోసియేట్ బి.రాము,ప్రాజెక్ట్ స్థాయి కోఆర్డినేటర్లు రామకృష్ణ,శ్రీకాంత్,సోనీ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు తీర్పును వెలువరించడం జరిగినది ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్న హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు

నందిగామ (గౌతమ్ న్యూస్): మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ 30 సంవత్సరముల సుదీర్ఘ పోరాట ఫలితమే.. ఈరోజు భారత అత్యున్నత న్యాయస్థానం జనాభా దామాషా ప్రకారం,ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు అనుకూలంగా తీర్పును వెలువరించడం జరిగినది..ఈ సందర్భంగా హర్షం వ్యక్తం చేస్తున్న హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు... సమన్యాయం, సమానత్వము, ఎస్సీ వర్గీకరణ, జరగాల్సిన ఆవశ్యకత ఉన్నదని, చీఫ్ జస్టిస్ చంద్రచూడ్, నేతృత్వంలోని ధర్మాసనం, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పును ఇవ్వటం జరిగినది. ఆర్టికల్ 341 ప్రకారం, ఆర్టికల్15,16 ల ప్రకారం సమానత్వం,స్వేచ్ఛ , ఎస్సీ ఎస్టీ, రిజర్వేషన్ల వర్గీకరణ వలన ఎస్సీ ఎస్టీ ప్రజలకు లబ్ధి చేకూరి, వారి అభివృద్ధికి పాటుపడుతుందని, ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా, కేంద్ర ప్రభుత్వం, ఫిబ్రవరి నెలలోనే సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించడం జరిగినది,ఈ తీర్పు యొక్క గొప్పతనం, మంద కృష్ణ మాదిగ దక్కుతుందని , భారతదేశ గ్రామాల్లో, కృష్ణ మాది ఫోటోకు ప్రతి ఒక్కరూ పాలాభిషేకం చేయాలని,తెలియజేస్తూ.. కృష్ణ మాదిగ భారత అత్యున్నత న్యాయస్థానం వారికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ..చందాపురం గ్రామానికి చెందిన, మీ హైకోర్టు న్యాయవాది ఎక్కిరాల హనుమంతరావు

## వీఆర్వో కీసర ప్రభాకర రావు ఆదరణ సభలో పాల్గొన్న బలంత రాజరత్నం మాస్టర్

నందిగామ (గౌతమ్ న్యూస్): వీఆర్వో కీసర ప్రభాకర్ రావు 15 రోజుల క్రితం నందిగామ రావులపాడు మధ్యలో ప్రమాదవశాత్తు మృతి చెందిన విషయం అందరికీ విధితమే ఈ సందర్భంగా ఆయన స్వగృహం అయిన పెనుగంచిప్రోలు మండలం శనగపాడు గ్రామంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల మధ్య ఆదరణ సభ నిర్వహించారు ఈ సందర్భంగా బలంత రాజరత్నం మాస్టారు మాట్లాడుతూ ప్రభాకర రావు తన చిన్ననాటి స్నేహితుడని, ఎప్పుడూ అందర్నీ ప్రేమగా, చిరునవ్వుతో పలకరించేవాడని, అత్యంత గౌరవించి, ప్రేమించే ఆప్తుడని, చిన్నతనం నుండి కలిసి పెరిగి కలిసి చదువుకుని కలిసి ఒక రూమ్ లోనే ఉండే వాళ్లమని. సినిమాలకు వెళ్లిన షికార్లు అయినా అక్కడ ఇద్దరు ఉండాల్సిందేనని, కష్టసుఖాలు ఒకరినొకరు పంచుకునే వారమని అని మాట్లాడుతూ చిన్ననాటి జ్ఞాపకాలను ఈ సభలో గుర్తు చేశారు , ప్రభాకర్ రావు చిన్నతనంలోనే తల్లిని పోగొట్టు కొన్నాడు అని, తన తండ్రికి, తనకు వండుకుంటూ చాలా ఇబ్బంది పడుతూ దీనస్థితిలో ఒకపక్క పని చేస్తూ మరోపక్క చదువుకుంటూ ఉన్నత విద్యను ఎమ్మెస్సీ బీఈడీ వరకు చదువుకుని కేవలం రెండు మార్కులు తేడాతో టీచర్ ఉద్యోగం కోల్పోయాడు అని అన్నారు. ఆ తర్వాత చిన్నపాటి ఉద్యోగం వీఆర్ఏ గా చేస్తూ మరణించిన తన తండ్రి ఉద్యోగాన్ని చేస్తూ ఆ కొద్దిపాటి జీతంతోనే కుటుంబాన్ని పోషిస్తూ వచ్చాడు అని, ఆ తర్వాత ప్రమోషన్ ద్వారా విఆర్ఓ గా చేస్తున్నాడని, ఇప్పుడు ఇప్పుడే స్థిరపడుతున్న టైం లో ఆ దేవుడు ఈ కుటుంబానికి తీరని లోటును మిగిల్చాడని అని అన్నారు. అంతేకాకుండా మా ఇద్దరి మధ్య ఎనలేని స్నేహం , ప్రేమ, అనవచ్చు, ఈ ఆదరణ సభకు వచ్చిన బంధువులకు స్నేహితులకు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదరించాలని సూచించారు. నా వంతు కృషి నేను చేస్తానని తెలియజేశారు.

## జగ్గయ్యపేట పట్టణంలోని అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తే సహించేది లేదు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర



నందిగామ (గౌతమ్ న్యూస్): జగ్గయ్యపేట పట్టణంలోని టీట్కో గృహాలకు వెళ్లే దారిలో స్థల వివాదం సృష్టించి ఆ స్థలం నాది అని ఒక అజ్ఞాత వ్యక్తి రోడ్డుకు అడ్డంగా గుంటను త్రవ్వి అధికారులును ఇబ్బంది పెడుతున్న విషయం తెలుసుకొని టిడ్కో గృహాలకు వెళ్లి పరిస్థితిని పరిశీలించారు ఈ



సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్థలానికి సంబంధించి వివాదం ఏమైనా ఉంటే కోర్టులో పరీక్షించుకోవాలని ఇష్టరాజ్యంగా ఇలా గుంటను త్రవ్వి ప్రజలకు ఉపయోగపడే పనులకు ఆటంకం కలిగిస్తే కఠినమైన చర్యలు ఉంటాయని తెలియజేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ డి ఈ శివ కోటేశ్వరరావు, టౌన్ సర్వేయర్ విశ్వనాథ్, మున్సిపల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మానుకోటలో పుట్టపర్తి సత్య సాయిబాబా 99 జయంతి ఉత్సవాలు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మానుకోట పట్టణ కేంద్రంలో గురువారం రోజున భగవాన్ శ్రీ పుట్టపర్తి సత్య సాయిబాబా 99 జయంతి ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర అధ్యక్షులు వారి సూచనల మేరకు ఆగస్టు ఒకటవ తేదీ నుండి నిత్య నగర సంకీర్తన కార్యక్రమం ప్రారంభించారు. 99 రోజుల నిత్య నగర సంకీర్తన భాగంలో గురువారం మొదటి రోజున సాయి కుటుంబ సభ్యులందరూ ఇరుకుల్ల మార్కండేయ 75వ పుట్టినరోజు వేడుకల సందర్భంగా ఇంటి వద్ద నగర సంకీర్తన ఏర్పరుచుకుని, జయంతి ఉత్సవాలు ప్రారంభించి ఉదయం ఐదు గంటల పది నిమిషాలకు ఓంకారంతో మొదలై తదుపరి సుప్రభాతం, దేవతా గాయత్రి మంత్ర పారాయణం, వేద పఠనం, జ్యోతి ధ్యానం తదుపరి నగర సంకీర్తన,ఫోటో సత్సంగం హారతి ఇచ్చి, తదుపరి భగవంతుని విభూతి ప్రసాదాన్ని అందజేసినారు. ఈ నగర సంకీర్తనలో మాధవరపు ప్రదీప్, బొడ్ల రామకృష్ణ, వందనం కమల్, బోనగిరి రవీందర్ గుప్తా, చీదిర ఉపేందర్, వివిఆర్, కొండ్లె శ్రీనివాస్, వందనం వినోద్, సోమ అనిల్, బొల్లం మౌనిక, మాలే శ్రీ కల, ఇమ్మడి జ్యోతి, గీత, రవిత, చీదర రజిని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మాచర్ల స్రవంతి కుటుంబ సభ్యులను పరామర్శించిన భారాస జిల్లా అధ్యక్షురాలు కవిత



మరిపెడ (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీలో నాలుగో వార్డుకౌన్సిలర్ మాచర్ల స్రవంతి అనారోగ్యంతో ఇటీవల స్వర్గస్థులవగా మరిపెడలో ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మహబూబాబాద్ మాజీ ఎంపీభారాస జిల్లాఅధ్యక్షురాలు మాలోత్ కవిత మాజీ జిల్లాగ్రంధాలయసంస్థ చైర్మన్, భారాస నాయకులు గుడిపుడి నవీన్ రావు కుడితి మహేందర్ రెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ సిందూరరవికుమార్ మున్సిపల్ కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ విజ్ఞప్తి మేరకు సింగరేణి కార్మికుల కోసం బస్ షెల్టర్ ఏర్పాటుకు అంగీకరించిన

### కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు.

### కృతజ్ఞతలు తెలియచేసిన గుర్తింపు సంఘం నాయకులు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : కొత్తగూడెం ఏరియా నుండి సత్తుపల్లి కి కార్మికులు అనుదినం 3 షిఫ్ట్ లు వెళ్తున్న క్రమంలో రుద్రంపూర్ వద్ద బస్ షెల్టర్ లేక వానలకు రోడ్డు మీద నే తడుస్తూ బస్ కోసం ఎదురుచూస్తూ ఇబ్బందులు పడుతున్నారు కావున కార్మికుల సౌకర్యార్థం బస్ షెల్టర్ ఏర్పాటు చేసి కార్మికులకు మేలు చేయాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకులు సెంట్రల్ ఆర్గనైజింగ్ కార్యదర్శి జి వీరస్వామి బ్రాంచ్ కార్యదర్శి జె గట్టయ్య కోరారు. అడిగిన వెంటనే సానుకూలంగా స్పందించిన జిఎం షాలెం రాజు వెంటనే సివిల్ అధికారులకు సమాచారం ఇచ్చి బస్ షెల్టర్ కోసం యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాల్సిందిగా అదేశించారు. జి ఏం ఆదేశాల మేరకు స్పందించిన సివిల్ ఏజిఏం రామకృష్ణ 3 రోజులలో బస్ షెల్టర్ ఏర్పాటుకు కృషి చేస్తామని స్థల పరిశీలన నిమిత్తం ఏఐటీయూసీ నాయకులతో కలిసి వెళ్లాల్సిందిగా ఇంజినీర్ అచ్యుత రామయ్య ను పురమాయించడం వెనువెంటనే స్థల పరిశీలన చేసి అక్కడ నిర్మాణానికి అనుకూలతను వ్యక్తం చేయడం పట్ల ఏఐటీయూసీ నాయకులు హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమం లో కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి జె గట్టయ్య మరియు సెంట్రల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వీరాస్వామి, యూనియన్ ఆఫీస్ బేరర్ సంధేబోయిన శ్రీనివాస్, ఏరియా స్టోర్స్ పిట్ కార్యదర్శి కమల్, వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అంత చిక్కని హత్యతో అంతా పరేషాన్!!

### పోలీసులకు సవాల్ గా శ్రీధర్ రెడ్డి హత్య!! రంగంలోకి దర్యాప్తు బృందం!!



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): వనపర్తి జిల్లా పరిధిలోని చిన్నంబాయి మండలం లక్ష్మీ పల్లి గ్రామంలో గత మే నెలలో రాత్రి నిద్రిస్తున్న సమయంలో దారుణ హత్యకు గురైన టిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి హత్య కేసులో మిస్టరీకి ముడిపడింది, ఈ హత్య రాష్ట్రంలో రాజకీయ హత్యగా సంచలనం లేపినప్పటికీ అప్పట్లో టిఆర్ఎస్ ,కాంగ్రెస్ పార్టీల మధ్య ఆరోపణలు ప్రచారోపణలతో అట్టుడికి పోయింది, ఈ హత్య పైన రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దర్యాప్తు బృందం ఏర్పాటు చేశారు, ఇప్పటివరకు రాష్ట్రంలో ఎన్నో హత్యలు జరిగినప్పటికీ దోపిడీలు ,అత్యాచారాలు, హత్యల విషయంలో పోలీసులు పై చేయి సాధించినప్పటికీ శ్రీధర్ రెడ్డి హత్య మాత్రం పోలీసులకు సవాల్ గా మారింది అని చెప్పవచ్చు ఇంతకాలం అయినా కూడా శ్రీధర్ రెడ్డి హత్యకు గల కారణాలను నిందితులను పట్టుకోవడంలో పోలీసులు వైఫల్యం చెందారని విమర్శలు వస్తున్నాయి, ఈ హత్య రాజకీయ హత్యగా చిత్రీకరించినప్పటికీ అధికార కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రమేయం ఉన్నట్లు టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు, మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గా పోటీచేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పదేపదే ఆరోపణ చేసినప్పటికీ ప్రస్తుతం సద్దుమణిగి మౌనంగా ఉన్నారు, ఈ హత్య కేసులో తమకు ఎలాంటి ప్రమేయం లేదని జూపల్లి కృష్ణారావు దేనికైనా సిద్ధమని సవాలు కూడా విసిరారు, శ్రీధర్ రెడ్డి హత్య పట్ల నిజమైన నేరస్తులను తక్షణమే అరెస్టు చేయాలని స్వయంగా కాంగ్రెస్ ప్రభుత్వం మంత్రి జూపల్లి కృష్ణారావు కూడా పోలీసులపై ఒత్తిడి చేస్తున్నట్లు తెలిసింది, శ్రీధర్ రెడ్డి హత్యకు జూపల్లి కృష్ణారావుకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా తేలిపోయింది, అయినా ఎన్నో హత్యలు చేదిస్తున్న పోలీసులు శ్రీధర్ రెడ్డి హత్యను ఎందుకు చేదించలేకపోతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు, హత్య జరిగినప్పటి నుంచి ఇన్వెస్టిగేషన్ అధికారిగా వనపర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగభూషణరావు తన దర్యాప్తును ఉమ్మరంగా రేయింబవళ్లు కృషి చేపట్టినప్పటికీ ఏ కోశాన కూడా ఆధారాలు లభించకపోవడం మూలంగా ఇటీవల మల్టీజ్ జోన్ 2 ఐజి సత్యనారాయణ మల్టిజోన్ డిఐజి ఇటీవల వనపర్తి నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన రావుల గిరిధర్ పర్యవేక్షణలో పోలీస్ దర్యాప్తు బృందం లో రవిపాల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సిసిఎస్ వనపర్తి తో పాటు ఆత్మకూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ శివకుమార్, క్రిష్ణ కిషోర్ తో పాటు మరి కొంత మంది దర్యాప్తుబృందాన్ని ఏర్పాటు చేశారు, ఈ దర్యాప్తు బృందం సాధ్యమైనంత త్వరగా నిందితులను అరెస్టు చేస్తామని చెప్పినప్పటికీ ఇప్పటివరకు కేసు కొలిక్కి రాలేదు, హత్యకు ఆధారాలు లేకున్నా జరగడం ఇదొక్క చర్చనీయాంశంగా మారింది, ఏదో ఒక రకంగా ఆనవాలు కనిపెట్టి పోలీసులు నిందితులను పట్టుకుని సాంకేతిక పరిజ్ఞానం పెరిగినప్పటికీ ఈ హత్య మాత్రం అంత చిక్కకుండా పోవడం పట్ల ప్రతిచోట ప్రతి ఒక్కరు చెక్ చేసుకుంటున్నారు, మొత్తం మీద ఈ హత్య పైన దర్యాప్తు బృందం తక్షణమే నిందితులను అరెస్టు చేయాలని ప్రజలకు ఉన్న అనుమానాలను వాస్తవాలను నిర్భయంగా బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు,

# మాదిగల ఆధ్వర్యంలో ర్యాలీ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన

### ఎమ్ఆర్పిఎస్ నాయకులు గుగ్గిళ్ల పీరయ్య, కోండ్ర ఎల్లయ్య మాదిగ



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఎస్సీ ల ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ విజయోత్సవం జరుపుకున్న ఎమ్ఆర్పిఎస్ జాతీయ కమిటీ గుగ్గిళ్ల పీరయ్య, దళితరత్న ఎమ్ఆర్పిఎస్ జాతీయ కార్యదర్శి కోండ్ర ఎల్లయ్య మాదిగ, ఎమ్ఆర్పిఎస్. మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఎస్సీ ల ఏ ,బి ,సీ ,డి వర్గీకరణ అమలుకై సుప్రీంకోర్టు నేడు ఇచ్చిన తీర్పు హర్షించదగ్గ తీర్పు అని సంతోషాన్ని వ్యక్తం చేస్తూ. మిఠాయిలు పంచుకున్నాము. గత 30 సం.లుగా అలుపెరగని పోరాటాలు నిర్వహించి ఎన్నో అక్రమ కేసులు, నిర్బంధాలు పాలకులు చేసిన కుట్రలకు యావత్ దళిత జాతి చిన్నాభిన్నమై పోయిందని చివరకు అంతిమంగా ధర్మమే గెలిచిందని సుప్రీంకోర్టులో 7 గురు న్యాయమూర్తులతో కూడిన ధర్మాసనం ఎస్సీ , ఎస్టీ ల వర్గీకరణ అవసరమని వెంటనే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు వర్గీకరణ చేసుకునే



అధికారం రాష్ట్ర ముఖ్యమంత్రులకు ఆదేశాలను ఇవ్వడం సుప్రీంకోర్టు న్యాయమూర్తులందరికి ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర కమిటీ పక్షాణ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. సుప్రీంకోర్టు తీర్పును అనుసరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి నిండు అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నానని చెప్పడం మాదిగ, మాదిగ ఉపకులాల తరపున కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నాం. 30 సం.లుగా ఎమ్ఆర్పిఎస్ ఉద్యమానికి సహకరించిన అన్ని రాజకీయ పార్టీల వారికి ప్రజాస్వామిక వాదులందరికి ఎమ్ఆర్పిఎస్ నాయకులందరికి మేడి పాపన్న రాష్ట్ర అధ్యక్షులు మరియు తెలంగాణ రాష్ట్ర కమిటీ పక్షాణ కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఇంతటి మంచి తీర్పు రావడానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోడీ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ. సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టి వారి నిజాయితీని చాటుకోవాలని విజ్ఞప్తి చేయుచున్నాం. ఈ విజయోత్సవ ర్యాలీ సందర్భంగా డా.బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి మిఠాయిలు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్పిఎస్ రాష్ట్ర నాయకులు గాడిపెల్లి వెంకన్న, పులి శ్రీను, సీహెచ్.రాధ, కుక్కల సుధా, దేవి ఉపేందర్, మంకిడి బాలకృష్ణ, అవారి సందీప్, గుళ్ళ సమ్మయ్య, వీరభద్రం, యాకయ్య, పద్మ, ఎల్లయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వలస కార్మికుల హక్కుల కోసం ఉద్యమించాలి...!

### బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ ఫెడరేషన్ సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు




మరిపెడ (గౌతమ్ న్యూస్): వలస కార్మికుల హక్కుల సాధన కోసం ప్రభుత్వాలను నిలదీయాలని అన్ని కార్మిక సంఘాల కలిసి ఐక్య పోరాటాలకోసం ఉద్యమించాలని, బిల్డింగ్ అండ్ అదర్స్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరాజు పిలుపునిచ్చారు. గురువారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక అమృనాయక్ తండాలో జరిగిన వలస కార్మికుల విస్తృతస్థాయి సమావేశం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కోటం రాజు పాల్గొని మాట్లాడుతూ 1979లో వలస కార్మికుల చట్టం ఏర్పడిందని చెప్పారు. ఇప్పటికీ ఆ చట్టం ఉన్నట్లు కార్మికులకు తెలియనియకుండా ప్రభుత్వాలు వారికోసం ఉన్న హక్కులను కాలరాస్తుందని కోటంరాజు విమర్శించారు. భవన నిర్మాణ కార్మికులు ప్రభుత్వాలకు లక్ష 25 వేల కోట్ల రూపాయలను ప్రభుత్వానికి చేసే రూపంలో చెల్లిస్తున్నారని తెలిపారు. అందులో కేవలం 87 వేల కోట్లు ఖర్చు చేసినట్టుగా తప్పుడు లెక్కలు చూపుతున్నారని ఆరోపించారు. కరోనా సమయంలో కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు వలస కార్మికులు కాలిబాటన నడిచిపోతుంటే లక్షలాదిమంది మృత్యువాత పడి మృతి చెందగా అప్పుడు సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని కేంద్ర ప్రభుత్వంపై మండిపడిందన్నారు. దేశంలో కార్మికుల సంఖ్య తేల్చాలని ప్రభుత్వానికి ఆదేశించగా, కేంద్ర ప్రభుత్వం మిశ్రమంగా స్పందించింది అన్నారు. అప్పటికి కూడా వివరాలు ఇవ్వకపోగా కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేయడానికి పూనుకుందన్నారు. వెల్ఫేర్ బోర్డులో సభ్యులుగా చేరిన ప్రతి సభ్యునికి ప్రమాదవశాత్తు జరిగిన ఘటనలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందచేయాలి కానీ ఆ డబ్బులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విచ్చలవిడిగా వాడుకుంటూ కార్మిక ఖజానాలను ఖాళీ చేశారని దుయ్యబట్టారు. గత 10 ఏళ్ల కాలంలో కేంద్రంలో నరేంద్ర మోడీ, రాష్ట్రంలో కెసిఆర్ ఇద్దరు కుమ్మక్కై కార్మిక నిధిని కాజేశారని కోటం రాజు ఆరోపించారు. అందుకే సిఐటియు రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దేశంలో వలస కార్మికుల హక్కుల కోసం పెద్ద ఎత్తున ఉద్యమించాలని పిలుపునిచ్చిందన్నారు. రాబోయే కాలంలో కులాలకు మతాలకు ప్రాంతాలకు భేదం లేకుండా కార్మికులంతా ఐక్య సంఘటనతో ప్రభుత్వాల మెడలు వంచే విధంగా ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. లేబర్ ఆఫీస్ కార్యాలయంలో కొంతమంది బోకర్లకు మాత్రమే అధికారులు అవకాశం ఇస్తున్నారాని , అర్హులైన కార్మికులకు సంక్షేమ నిధి సక్రమంగా అందడం లేదని ఇప్పటికైనా ప్రభుత్వాలు కళ్లు తెరిచి వాస్తవా అవ్వస్తవాలను పరిశీలించి ప్రమాదవశాత్తు బీమాను, అట్లాగే.గర్భిణీ స్త్రీలకు రావలసిన 30 వేల రూపాయలను సకాలంలో చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వలస కార్మిక సంఘం నాయకులు బొడ్డు వెంకన్న, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దుండి వీరన్న, జిల్లా నాయకులు నందిపాటి వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, మండల అధ్యక్షులు ధరావత్ వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ బండ వీరస్వామి, మండల కార్యదర్శి డి యాదగిరి, మండల ఉపాధ్యక్షులు మల్సూరు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కామినేని వెంకట్రావు మండల ఉపాధ్యక్షులు బుష్పాక ముత్తయ్య ,సాంబయ్య, బొడ్డుశ్రీను, శేషగిరి, కామిండ్ల వెంకన్న, జినక సైదులు, తదితరులు ఉన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి గారికి పాలకభిషేకం చేసిన బండ వెంకన్న, మేరుగు రవీందర్ గౌడ్ కళాబృందాం



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): తెలంగాణ సాంస్కృతిక విభాగనికి రెండు పీఆర్సీలు పెంచిన సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ బండ వెంకన్న ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి , మంత్రి జూపల్లి కృష్ణారావు, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క చిత్రపటాలకు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కోర్టు ఆవరణలోని అంబేద్కర్ విగ్రహం ముందు పాలాభిషేకం చేసిన సాంస్కృతిక సారథి మహబూబాబాద్ జిల్లా కళాకారులు. బండ వెంకన్న జిల్లా కో-ఆర్డినేటర్ మాట్లాడుతూ గత కెసిఆర్ ప్రభుత్వం మాకు ఉద్యోగం ఇచ్చి మంచి పని చేసింది. కానీ సాంస్కృతిక సారథి మండలి చైర్మన్



రసమయి బాలకిషన్ మాకు నట్టేట ముంచారు. కెసిఆర్ ప్రభుత్వం దగ్గర రసమయి బాలకిషన్ దగ్గర కావడానికి సాంస్కృతిక కళాకారుల శ్రమను దోపిడీ చేసి, కెసిఆర్ ప్రభుత్వానికి కళాకారులను దూరంగా ఉంచారు. కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం కళాకారుల శ్రమను గుర్తించి 580 పైచిలుకు కళాకారులను గుర్తించి వారికి రెండు పిఆర్సీలు పెంచింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేసి, కృతజ్ఞతలు తెలిపిన మానుకోట సాంస్కృతిక కళాబృందం. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా తెలంగాణ ఉద్యమకారులు డోలి సత్యనారాయణ, శాంతం రామరాజు, కమ్మగాని కృష్ణమూర్తి పాల్గొని, మాట్లాడుతూ కళాకారుల శ్రమ ఫలితమే ఈనాడు తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని, అదేవిధంగా ప్రభుత్వం అందించే వివిధ పథకాలు కూడా ప్రజలకు అందే విధంగా వారి సేవలను ఉపయోగించుకుంటున్నందుకు ముఖ్యమంత్రి కి, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాకారులు మేరుగు రవీందర్ గౌడ్, కొమిరె వెంకన్న, గిద్దె రాంనర్సయ్య, గడ్డం రాజమౌళి, కొలిశెట్టి సత్యనారాయణ, మునికుంట్ల ఐలేష్ కుమార్, ఉప్పరి సురేష్, మిట్టగడుపుల భరత్, దర్శనం యుగేంధర్, కందుకూరి అనిల్, పి. భిక్షపతి, దేశెట్టి ప్రవీణ్ కుమార్, శారు వెంకటేష్, గౌరారపు యుగేంధర్, బక్కి యాదయ్య, బోడ పరమేష్, పోతురాజు అశ్విని, చెడుపాక కవిత, వజ్జ రాజ్యలక్ష్మి, డాగీ రోజ, ఈసం సింధూజ, సట్ల అంజలి, కొదుమూరి కీర్తి, సాంస్కృతికవిభాగం కళాకారులు పాల్గొన్నారు.

# గుండంరాజుపల్లి గ్రామం మీదుగా నర్సింహులపేట కి బస్సు పునర్దించండి

### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేత

### ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ మధు



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** విద్యార్థుల చదువును దృష్టిలో పెట్టుకొని గుండంరాజుపల్లి రాజు పల్లి మీదుగా నరసింహులుపేట మండలానికి కేంద్రానికి బస్సును ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ శివప్రసాద్ కి వినతిపత్రం అందించారు. ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ఆ రూట్లలో బస్సు నడపకపోవడం వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. జిల్లా కేంద్రంలో చదివే విద్యార్థులకు బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల చదువు అనేది అందని ద్రాక్షగా మారిందని అన్నారు. గత రెండు సంవత్సరాల ముందు ఆ రూట్లలో బస్సులు నడిపిన దాన్ని మధ్యలోనే ఆపేసి విద్యార్థులకు నష్టం చేస్తున్నారని అన్నారు. కావున డిపో మేనేజర్ స్పందించి గుండంరాజుపల్లి మీదుగా నరసింహులుపేట మండల కేంద్రానికి బస్సులు నడపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీని కమిటీ సభ్యుడు సంజయ్, నాయకులు చందు, సురేష్, తేజ, పవన్, మహేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు హర్షనీయం...

### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్...



మెదక్,**(గౌతమ్ న్యూస్):** ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నాము అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పుని స్వాగతిస్తున్నామని, అణగారిన వర్గాల దశాబ్దాల పోరాటానికి న్యాయం జరిగిందని, కాంగ్రెస్ మెదక్ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు అలుపెరగని పోరాటం చేశారన్నారు. ఎస్సీ వర్గీకరణతో ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని వివరించారు. పార్లమెంట్ ఎన్నికల్లో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికలు ఇచ్చిన హామీ ప్రకారం ఎంతో కృషి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మరియు మంత్రివర్గానికి భాగ్యరాజ్ శుభాభివందనలు తెలిపారు.

# ఆనారోగ్యంతో బయ్యారం ఎంపిడిఓ మృతి



బయ్యారం **(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం అభివృద్ధి అధికారి ఎంపిడిఓ బి.శ్రీనివాసరావు అనారోగ్యంతో గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. కార్యాలయ సిబ్బంది తెలిపిన వివరాల ప్రకారం గత వారం,పది రోజులు గా ఆనారోగ్యంతో బాధపడుతున్నట్లు,ఆనారోగ్య కారణాల వలన విధులకు దీర్ఘకాలిక సెలవు పై వెళ్లినట్లు తెలిపారు. తన అకాల మరణ వార్తతో కార్యాలయం సిబ్బంది,పలువురు దిగ్భ్రాంతికి గురయ్యారు. వారికి ప్రగాడ సానుభూతిని, సంతాపాన్ని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ న్యాయమైంది అని తీర్పునిచ్చిన సుప్రీంకోర్టు

### సంబరాలు నిర్వహించిన మాదిగ సంక్షేమ సంఘం, రామవరం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి**(గౌతమ్ న్యూస్):** కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలో మాదిగ సంక్షేమ సంఘం, అంబేద్కర్ భవన్ నందు ఘనంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా నాయకులు మాట్లాడుతూ ఈరోజు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి వైవి .చంద్రచూడు మరియు ఏడుగురితో కూడిన ధర్మాసనం అనుకూలంగా తీర్పునివ్వడం హర్షించదగ్గ విషయం అన్నారు. గతంలో అనేక కనీసం వేసిన చట్టబద్ధత రాకపోవడంతో ఎంతోమంది ఎస్సీ మాదిగలు ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు కోల్పోయారన్నారు. ఆగస్టు 1న మాదిగల హక్కుల దినోత్సవంగా జరుపుకోవాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొయ్యాడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్, జిల్లా నాయకులు కొత్తూరు మదనయ్య, చాట్ల హనుమంతు, మాటెటి గోపాల్, సావిటి స్వామి, కూరగాయల శ్రీనివాస్, డప్పు కుమార్, కంపెల్లీ దుర్గయ్య, మోరే భాస్కరరావు, ఇన్దిగపల్లి శంకర్, గడ్డం రామచందర్, రామంచి శ్రీనివాస్, ఓడ్దూరి హరిబాబు, గడ్డం రాజశేఖర్, సిహెచ్. కుమారస్వామి,ఎనగందుల వెంకటేశ్వర్లు, బొంకూరి పోశం మల్లారపు కొమురయ్య, మధు కృష్ణ, ఇల్లందుల పోచయ్య, మన్నెంపెల్లీ మోహన్, కొయ్యాడ శ్రీనివాస్, నమిల్ల మధు, మద్దికుంట గణేష్, చెరుపల్లి కోటి,సామర్ల సారయ్య, కె.నర్సయ్య, నమిల్ల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### రాహుల్ కుట్టిన చెప్పులకు భలే గిరాకీ..

# ఎంత పలుకుతుందంటే..!



లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఇటీవల ఉత్తరప్రదేశ్ పర్యటనలో చెప్పులు కుట్టే వ్యక్తిని కలిశారు. ఈ సందర్భంగా అతడి సాధకబాధకాలు తెలుసుకున్నాక.. చెప్పులు తీసుకుని రాహుల్ కుట్టారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. అంతేకాదు.. అతడు కూడా భలే ఫేమస్ అయ్యాడు. ఉత్తరప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్‌లో ఈ ఘటన చోటుచేసుకుంది. తాజాగా రాహుల్ కుట్టిన చెప్పులకు భలే గిరాకీ పెరిగింది. రూ.10 లక్షలకు ఇవ్వాలంటూ ఒకరు ఆఫర్ చేశారు. అంతేకాదు.. అనేక మంది షాపు దగ్గర ఆగి అతడిని అభినందిస్తున్నారు. ఇంకొందరు సెల్ఫీలు తీసుకుంటున్నారు. దీంతో అతని దుకాణానికి తాకిడి పెరిగింది. దీంతో రాహుల్ గాంధీకి చెప్పులు కుట్టే వ్యక్తి కృతజ్ఞతలు తెలిపాడు. పరువు నష్టం కేసులో కోర్టు విచారణకు హాజరయ్యేందుకు సుల్తాన్‌పూర్‌కు రాహుల్ వెళ్తుండగా చెప్పులు కుట్టే రామ్ చెట్ దుకాణం దగ్గర ఆగారు. అతడితో మాట్లాడుతూ చెప్పు కుట్టేందుకు ప్రయత్నించిన దృశ్యాలు వైరల్‌గా మారాయి. రాహుల్ పర్యటన తర్వాత తన జీవితం మారిపోయిందని చెప్పులు కుట్టే రామ్ తెలిపాడు. ప్రజలు తమ బైక్‌లు, కార్లు ఆపి తనను పిలుస్తున్నారన్నారు. అంతేకాకుండా గౌరవం కూడా పెరిగిందని చెప్పుకొచ్చాడు. ఒక కాలర్ రూ. 10 లక్షల వరకు రాహుల్ కుట్టిన చెప్పులు కొనేందుకు ఆఫర్ చేసినట్లు చెప్పాడు. ఒక వ్యక్తి నగదుతో కూడిన బ్యాగ్‌లను అందించాడని.. కానీ తాను తిరస్కరించినట్లు చెప్పాడు.

# గ్రామపంచాయతీ సిబ్బంది కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేత

### ఆపదలో ఉన్న కుటుంబాలకు భరోసా కల్పిస్తున్న సమ్మి గౌడ్ ఫౌండేషన్



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా కేసముద్రం మండలం కేసముద్రం పట్టణంలోని కిష్టాపురం కు చెందిన స్థానిక మేజర్ గ్రామపంచాయతీలో సిబ్బందిగా పనిచేస్తున్న మైదం ప్రశాంత్ (అమ్ములు) బావ మేళ్లచెర్వు కిరణ్ ఆర్.ఎం.పి డాక్టర్ గుండెపోటుతో మరణించగా మృతుని భార్య రాధికను కూతుర్లు ఇవాంజలిన్, ఏంజెల్ లను,అత్త పద్మ ను, అమ్మా నాన్నలను పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారి కుటుంబానికి 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేశారు. మండల కేంద్రంలో ని ఏ పేద కుటుంబమైన సరే ఆపదలో ఉన్నారని తెలియజేస్తే చాలు వెంటనే వారి ఫౌండేషన్ తరపున ఆ కుటుంబాలను ఆదుకోవడం జరుగుతుందని, సేవా గుణం కలిగిన మంచి మనసున్న వ్యక్తి సమ్మన్నకి మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని వారి నిస్వార్థమైన సేవలు మండల కేంద్రంలో ప్రతి కుటుంబానికి అందుతున్నాయని ఇలాంటి వ్యక్తి ఏ పదవులు లేకపోయినా ఏది ఆశించకుండా తను చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయని వారికి మా అండదండలు ఉంటాయని కిష్టాపురం వాసులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఎర్రంశెట్టి అశోక్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, ఆగే రాము, జల్లంపల్లి శ్రీనివాస్, గుండే రాంచందర్, కొంగరి శీను, అర్జున్, జల్లంపల్లి శ్రీను, నరేష్ యాకన్న, భాస్కర్, సౌందర్య, పూలమ్మ కనకలక్ష్మి, సుమలత, కవిత, సుశీల, యాకమ్మ, విజయ,కరుణ, బుచ్చమ్మ, మమత, లచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

### ప్రతి తల్లి తమ బిడ్డకు తల్లి పాలు అందించేలా అధికారులు అవగాహన పరచాలి

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** గురువారం మహబూబాబాద్ పట్టణంలోని ఇందిరానగర్ కాలనీలోని ప్రాథమిక పాటశాల అంగన్వాడీ కేంద్రంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ,





వైద్య శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన తల్లి పాల వారోత్సవాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాల ప్రాముఖ్యాన్ని తెలియజేసేందుకు ప్రతి సంవత్సరం ఆగస్టు 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు తల్లిపాల వారోత్సవాలు



నిర్వహిస్తున్నారన్నారు. తల్లి పాల వారోత్సవ కార్యక్రమాలను జిల్లాలో నిర్వహించేందుకు అంగన్ వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది. ఈ కార్యక్రమం ప్రాముఖ్యతపై ప్రజలకు తెలియజేయాలని, అధికారులు ఖచ్చితమైన ప్రణాళికతో ఉన్నారని, శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సీజనల్ వ్యాదులలో ప్రత్యేకంగా చిన్న పిల్లల ఆరోగ్య సమస్యలపై వైద్యాధికారులు దృష్టి సారించి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, వారి ఆరోగ్యంపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలన్నారు. బరువు తక్కువ ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. వైద్యశాఖ, అంగన్వాడీ సిబ్బంది, పంచాయతీ రాజ్ వారు, విద్యాశాఖ వారు, అదే విధంగా మున్సిపల్ పరిధిలో మునిసిపల్ కమిషనర్లు సమన్వయంతో సామ్, మామ్ పిల్లలపై ప్రత్యేక దృష్టి వహించాలన్నారు. ఉన్నతాధికారుల సలహా, సూచనలు పాటించి సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ కళావతి బాయి మాట్లాడుతూ తల్లి పాలతోనే బిడ్డ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటుందని, బిడ్డ పుట్టిన గంటలోపు బిడ్డకు ముర్రుపాలు తాగించాలన్నారు. తల్లిపాలను మించిన ఔషదం లేదని అన్నారు. దీంతో బిడ్డ రక్తహీనత బారినపడకుండా ఉంటుందని తొలిదశలో శిశువును అంటువ్యాధుల నుంచి కాపాడటమే కాకుండా మనోవికాసానికి తోడ్పడతాయని అన్నారు.



జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన గంటలోపే పాలిచ్చేలా తల్లికి సాయం చేయాలన్నదే వారోత్సవాల ఉద్దేశం అని, నవజాత శిశువు ఆరోగ్యంగా పెరగడానికి తల్లిపాలు ఎంతగానో దోహదపడతాయని, తల్లి పాల ప్రాముఖ్యతను వివరించేందుకు జిల్లావ్యాప్తంగా అంగన్వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారిని కళావతి భాయ్, డి.డబ్ల్యూ.ఓ వరలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్, ఎమ్మార్వో భగవాన్ రెడ్డి, సబ్ యూనిట్ ఆఫీసర్స్ వడ్డెబోయిన శ్రీనివాస్, ఒబిలి శెట్టి రామకృష్ణ, కౌన్సిలర్ మారినేని శ్రీదేవి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు మార్నేని కిరణ్, ఇంచార్జ్ డిపి హెచ్ఎన్ఓ మంగమ్మ, సూపర్వైజర్ రత్నకుమారి, అంగన్వాడి సూపర్వైజర్స్, ఆశాలు, ఉద్యోగులు, ప్రజలు పాల్గొన్నారు.

# శంషాబాద్ చౌదరి గూడ గ్రామపంచాయతీ వర్కర్ బాగోతం

### అధికారుల అండతో అవినీతి

### విచారణకు జంకుతున్న అధికారులు

శంషాబాద్ **(గౌతమ్ న్యూస్):** శంషాబాద్ మండల్ చౌదర్ గూడా గ్రామ పంచాయతీ పరిధిలోని మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో గోల్ మాల్ జరిగింది. పనిచేయకుండానే జాబ్ కార్డుతో వేల రూపాయల కూలి కాజేశారు. గ్రామ పంచాయతీ మల్టిపుల్ వర్కర్ సంబంధిత అధికారుల అండదండల తో తన భార్య పనిచేయకుండానే చేసినట్లు తప్పుడు రికార్డులు చూపి డబ్బులు డ్రా చేసుకున్న తతంగం ఇటీవల వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటన శంషాబాద్ మండల పరిధిలోని చౌదరి గూడ గ్రామంలో జరిగింది. గ్రామపంచాయతీ లో మల్టిపుల్ వర్కర్ గా పని చేసే గుర్రంపల్లి రాకేష్ తన భార్య గుర్రంపల్లి నవీన పేరుమీద మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జాబ్ కార్డు పొందారు. ఆమె ఒక ప్రైవేటు హాస్పిటల్ ఉద్యోగం చేస్తున్నట్లు తెలుస్తున్నది. పంచాయతీ లో మల్టీపుల్ వర్కర్ గా పని చేస్తున్న ఆయన మొక్కల సంరక్షణ కోసం వాచర్ గా తన భార్య పనిచేస్తున్నట్లు తప్పుడు




రికార్డులు సృష్టించారు. ప్రతినెల ఉపాధి హామీలో పనిచేస్తున్నట్లుగా అకౌంట్లో వేసిన డబ్బులు డ్రా చేసుకున్నారు. ఈ అవినీతి బాగోతం కొన్ని సంవత్సరాలుగా జరుగుతుంది. ఈ విషయంలో పంచాయతీ కార్యదర్శి తో పాటు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పర్యవేక్షిస్తున్న అధికారుల పాత్ర పై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ అవినీతి బాగోతం ఇటీవల కొంతమంది వ్యక్తులు సంబంధిత కార్యాలయంలో సమాచార హక్కు చట్టం ప్రకారం దరఖాస్తు చేస్తే విషయం బయటపడింది. దీనిపై విచారణ చేయాలనీ ఎంపీడీవోను సంబంధిత వ్యక్తులు సంప్రదిస్తే పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన నివేదికనే ఫైనల్ అని చెప్పినట్లు తెలిసింది. అవినీతి చేసిన వారిపై విచారణ చేపట్టి అక్రమ మార్గం ద్వారా తీసుకున్న డబ్బులు రికవరీ చేయాలన్న విషయం ఎంపిడిఓ పట్టించుకోలేదని తెలుస్తున్నది. ఉపాధి హామీలో అవినీతి జరిగింది లేనిది బహిరంగ విచారణ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. అవినీతికి పాల్పడినట్లు రుజువైతే బాధ్యులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకొని విధుల నుంచి శాశ్వతంగా తొలగించాలని సంబంధిత అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని చౌదరి గూడ గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ఎవరెన్ని కుట్రలు చేసినా..

### సిఎమ్ సి స్థలం ముమ్మాటికీ గ్రామానిదే..

### గ్రామానికి ఇచ్చిన స్థలంపై రాజకీయాలు మానుకోవాలి.

### మండల రాజకీయ అఖిలపక్ష కమిటీ నాయకుల ఏకాభిప్రాయం

బయ్యారం**(గౌతమ్ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా ,బయ్యారం: మండలంలోని గత కొన్ని సంవత్సరాల క్రితం సిఎంసి స్థలం వివాద నేపథ్యంలో పొరపట్టగలిగిన భూమిని గ్రామానికి 1800 గజాలు ఇవ్వడం జరిగిందని, ఇది మండల ప్రజలందరికీ అఖిలపక్ష నాయకులు అందరికీ తెలిసిన విషయమేనని అఖిలపక్ష నాయకులు తన అభిప్రాయాలను వ్యక్తం చేశారు. దీనిపై గురువారం మండల కేంద్రంలో వి బి టి ఫంక్షణాల్లో మండల రాజకీయ పార్టీల అఖిలపక్ష కమిటీ నాయకులు సమావేశమును నిర్వహించారు. ఈ సమావేశంలో





సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు గౌని ఐలయ్య కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తాత గణేష్ , సిపిఎం పార్టీ జిల్లా నాయకులు మండ రాజన్న సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సారిక శీను టిడిపి పార్టీ నాయకులు బిజెపి పార్టీ నాయకులు పాల్గొని మాట్లాడుతూ సీఎం సి స్థలము గ్రామ అభివృద్ధి కోసం ఆనాడు 2009 సం ,,లో గ్రామానికి ఇచ్చిన మాట వాస్తవమని నేడు కొంతమంది ఆ విలువైన స్థలంపై కన్నేసి దానిని కాజేయాలని కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నట్లు ఆరోపించారు. ఎవరైనా గ్రామ అభివృద్ధి కోసం ఇచ్చిన స్థలంపై వివాదం కోసం, కుల రాజకీయాలు చేస్తూ గ్రామాన్ని గ్రామ ప్రజలను ఇబ్బంది పెట్టే చర్యలు అనైతికమని వారు ఆరోపించారు. గతంలో గ్రామ అభివృద్ధి కోసం గ్రామ పెద్ద లు ప్రభుత్వ కళాశాల, ఆసుపత్రికి ,పాఠశాల కు ,పోలీసు స్టేషన్ కు స్థలాలు ఇచ్చి ఇక్కడ అభివృద్ధి కి పాటుపడినట్లు తెలిపారు. సిఎమ్ సి స్థలంపై ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే ,ఎంపి ,మంత్రులను కలిసి మెమోరాండం ఇచ్చి న్యాయం జరుగక పోతే దశల వారీగా ఉద్యమాలు చేపడతామని నాయకులు ఏకాభిప్రాయం వ్యక్తం చేసినట్లు తెలిపారు. దీనిపై అధికారులు ప్రజాప్రతినిధులు ఆలోచించి గ్రామాభివృద్ధికి సహకరించాలని, అఖిలపక్ష నాయకులు అధికారులను కోరారు . లా అండ్ ఆర్డర్ కు ఎవరు విఘాతం చేస్తున్నారో ఆలోచించాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున గ్రామ అభివృద్ధి కమిటీ నాయకులు ,వీరెంకులు ,నాయిని శ్రీనివాస్ రెడ్డి , సోమిరెడ్డి ,సంపత్ ,ఏనుగుల ఐలయ్య , నామ బాబురావు , బండారి ఐలయ్య , చంద్రయ్య కేతమల్లు ఇతర కుల సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## పేద కుటుంబానికి స్వయంగా చంద్రబాబు పెన్షన్ అందజేత




ఆంధ్రప్రదేశ్ లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన చాలా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా పరిపాలన పరంగా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు చంద్రబాబు. అలాగే పేద ప్రజలకు పెన్షన్లు పంపిణీ చేయడంలో కూడా ముందుంటున్నారు. తాజాగా సత్యసాయి జిల్లా మడకశిర మండలం గుండుమలలో సీఎం చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఓ పేద కుటుంబం ఇంటికి వెళ్లి సమస్యలు తెలుసుకున్నారు. వారింట్లో ఇద్దరికి స్వయంగా పెన్షన్ డబ్బులను అందజేశారు. అనంతరం వాళ్ల ఫ్యామిలీని అప్యాయంగా పలకించారు. ఎవరు ఏం చేస్తున్నారో కనుక్కున్నారు. పిల్లలు ఏం చదువుకున్నారని అడిగారు. కాళ్లకు మొక్కపోతే వద్దని చెప్పారు. 'నువ్వు నా కాళ్లు పట్టుకుంటే నేను పట్టుకోవాల్సి వస్తుంది.' అని తెలిపారు. వారితో కలిసి చంద్రబాబు గ్రూపు ఫొటోలు దిగారు. తాము ఆర్థికంగా కష్టాల్లో ఉన్నామని, తమకు ఉపాధి కల్పించాలని సీఎం చంద్రబాబును ఆ కుటుంబ సభ్యులు కోరారు. వెంటనే కలెక్టర్ను పిలిచి వారు ఆర్థికంగా ఎదిగేందుకు ఏం చేయాలో అది ఆలోచించి చేయాలని సూచించారు.

## పింఛన్ల పంపిణీ విజయవంతంగా సాగడం హర్షణీయం..




ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఎన్డీయే కూటమి పాలన ప్రారంభమయ్యాక పెంచిన సామాజిక పింఛన్లను రెండో నెలలోనూ విజయవంతంగా లబ్ధిదారులకు ఇంటి దగ్గరే పంపిణీ చేశారు అని ఏపీ డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్ తెలిపారు. 64 లక్షల మందికి పైగా లబ్ధిదారులకు రూ.2737.4 కోట్ల మొత్తాన్ని ఈ రోజు ఉదయం నుంచీ ఇంటింటికీ వెళ్ళి పెన్షన్లు అందించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రూపొందించిన కార్యక్రమం ప్రజలకు చేరువైంది అని పేర్కొన్నారు. అందరూ హర్షించేలా పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని తీసుకువచ్చిన ముఖ్యమంత్రికి మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాను.. గత పాలకులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని అతలాకుతలం చేసినా సంక్షేమ పథకాల అమలుకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా ఈ ప్రభుత్వం ముందుకు వెళ్తుంది అని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చెప్పుకొచ్చారు. అయితే, ఏపీ వ్యాప్తంగా ఇవాళ ఉదయం నుంచి సాయంత్రం 4 వరకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కొనసాగింది. రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 96 శాతం మేర పెన్షన్ల పంపిణీ పూర్తైందని అధికారులు తెలిపారు. తొలి రోజునే 96 శాతం పెన్షన్లను పంపిణీ చేసి ఎన్డీయే కూటమి ప్రభుత్వం రికార్డు సృష్టించింది. ఒక్క రోజులోనే పెన్షన్ల పంపిణీని పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం.. గ్రామ, వార్డు సచివాలయాల కార్యదర్శుల ద్వారా పెన్షన్ల పంపిణీ చేపట్టింది.. సాయంత్రం 4 గంటల సమయానికి 96 శాతం పెన్షన్ల పంపిణీ పూర్తి చేశారు. మిగిలిన నాలుగు శాతం పెన్షన్ల పంపిణీని పూర్తి చేసేలా సచివాలయ ఉద్యోగుల ప్రయత్నాలు చేస్తున్నారు. అత్యధికంగా కృష్ణా జిల్లా, అత్యల్పంగా అల్లూరి జిల్లాలో పెన్షన్ల పంపిణీ చేశారు.

## కలెకర్లతో రెండ్రోజుల భేటీకి చంద్రబాబు రెడీ-టార్గెట్ ఇదే..!



ఏపీలో కూటమి సర్కార్ అధికారం చేపట్టి రెండు నెలలు కావస్తున్న నేపథ్యంలో పాలనపై పట్టు సాధించేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నాలు ప్రారంభించారు. ఇప్పటికే కీలకమైన ఐఏఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలను పూర్తి చేసిన ఆయన.. ఇప్పుడు వారిని తమ ప్రభుత్వ పాలనకు అనుగుణంగా మార్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం ఈ నెల 5,6 తేదీల్లో కలెక్టర్లతో పాటు ఎస్పీలతోనూ భేటీ కాబోతున్నారు. ఈ నెల 5,6 తేదీల్లో రెండు రోజుల పాటు రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాక్ లో కలెక్టర్ల సమావేశాన్ని నిర్వహించనున్నట్టు రాష్ట్ర రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా ఇవాళ వెల్లడించారు. ఈమేరకు రాష్ట్ర సచివాలయంలో సిసిఎల్ఏ జి.జయలక్ష్మితో కలిసి సంబంధిత శాఖల అధికారులతో సన్నాహక ఏర్పాట్లపై ఆయన సమీక్షించారు. మొదటి రోజు కలెక్టర్లతోను, రెండో రోజు కలెక్టర్లు,ఎస్పిలతో కలిసి సంయుక్త సమావేశం నిర్వహించనున్నట్టు తెలిపారు. 5వ తేదీ ఉదయం 10గం.ల నుండి 11 గం.ల వరకూ కలెక్టర్ల సమావేశ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. రెండు రోజుల్లోనూ ఉదయం 10గం.ల నుండి సా.6గం.ల వరకూ కలెక్టర్ల సమావేశం ఉంటుందని స్పెషల్ సిఎస్ సిసోడియా పేర్కొన్నారు. మరోవైపు రాష్ట్రంలో కీలక అధికారుల బదిలీల ప్రక్రియ పూర్తి చేసిన చంద్రబాబు.. ఇక పాలనపై పూర్తిగా ఫోకస్ పెట్టబోతున్నారు. ఇప్పటికే గత వైసీపీ ప్రభుత్వంలో చోటు చేసుకున్న అక్రమాలపై శ్వేతపత్రాల్ని విడుదల చేసిన చంద్రబాబు.. ఇప్పుడు ప్రతీ శాఖలోనూ చేయాల్సిన ప్రక్షాళనపై దృష్టిసారించనున్నారు. అంతకంటే ముందు ప్రభుత్వ ప్రాధాన్యాలను కలెక్టర్లకు, ఎస్పీలకు ఆయన వివరించనున్నారు. ప్రతీ ప్రభుత్వం ఏర్పాటు కాగానే ముందుగా చేసే పని ఇదే అయినా ఈసారి మాత్రం కూటమి సర్కార్ ఏర్పాటైన రెండు నెలలకు చంద్రబాబు ఈ భేటీ ఏర్పాటు చేస్తున్నారు. ఇందులో చంద్రబాబు చేసే దిశానిర్దేశం, ఆదేశాలు ఐదేళ్ల పాటు అధికారులకు దిక్సూచిగా పనిచేయనున్నాయి.

## ఎక్సైజ్ శాఖలో సంస్థాగత మార్పులు చేసేలా ఏపీ సర్కార్ చర్యలు..




ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎక్సైజ్ శాఖ పని తీరు మెరుగు పరిచే విషయమై కసరత్తు చేస్తుంది. స్పెషల్ ఎన్ ఫోర్సుమెంట్ బ్యూరో- సెబ్ రద్దు చేసే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంది.ఎక్సైజ్ శాఖలో సంస్థాగత మార్పులు చేసేలా చర్యలు చేపట్టింది. ఎక్సైజ్ శాఖలో సంస్థాగత మార్పులపై అధ్యయనం చేసేందుకు అంతర్గత కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు జీవో జారీ చేసింది. 19 మంది సభ్యులతో కూడిన కమిటీని ఏపీ సర్కార్ ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో ఎక్సైజ్ డీసీ నుంచి కానిస్టేబుల్ వరకు అందరిని సభ్యులుగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఒకే గొడుగు కింద ఎక్సైజ్ శాఖను తెచ్చేలా ఈ కమిటీ అధ్యయనం చేయనుంది. 2020లో ఎక్సైజ్ శాఖను రెండు ముక్కలు గత వైసీపీ ప్రభుత్వం చేసింది. ఎక్సైజ్, సెబ్ విభాగాలుగా చేసి కార్యకలాపాలు నిర్వహించింది.. సిబ్బంది కొరతతో పాటు ఇబ్బందులను సెబ్, ఎక్సైజ్ శాఖ ఎదుర్కొన్నాయి. ఇక, ఎక్సైజ్ శాఖలో సంస్థాగతంగా మార్పులు చేస్తామని శ్వేత పత్రంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ప్రస్తావించింది. ఆగస్టు మూడో తేదీలోకా తుది నివేదిక ఇవ్వాలని కమిటీకి ఏపీ సర్కార్ ఆదేశాలు జారీ చేసింది.

## కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లుంది

హైదరాబాద్: కేసీఆర్‌ను తిట్టేందుకే అసెంబ్లీ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఉందని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు. ఎంతసేపూ కేసీఆర్‌ను తిట్టడం కాదు.. సమర్థ పాలనపై దృష్టి పెట్టాలని సూచించారు. శాసనసభలో తాను కనిపిస్తేనే.. సీఎం రేవంత్‌రెడ్డికి కంటగింపుగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణభవన్‌లో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డితో కలిసి ఆమె మీడియాతో మాట్లాడుతూ.. మహిళల పట్ల సీఎం ప్రవర్తించిన తీరుపై విమర్శలు గుప్పించారు. సభలో మాట్లాడే అవకాశం ఇవ్వాలని 4 గంటలు నిల్చున్నా కూడా మైక్ ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. "మేం ఇప్పటి వరకు ఎంతోమంది సీఎంలను చూశాం. వైఎస్ఆర్, చంద్రబాబు, కేసీఆర్ మహిళలకు సభలో ఎంతో గౌరవం ఇచ్చేవారు. మహిళలకు అవకాశం ఇవ్వాలని చెప్పేవారు. సభలో 9 మంది మహిళా సభ్యులున్నా.. మాట్లాడే అవకాశమే రావట్లేదు. ఎస్సీ వర్గీకరణపై మాట్లాడుదామనుకుంటే మైకు ఇవ్వలేదు. పార్టీ మారటం పెద్ద నేరమైతే.. ఇప్పుడు కాంగ్రెస్‌లోకి భారాస ఎమ్మెల్యేలు రాలేదా? రాహుల్ గాంధీ మిమ్మల్ని నమ్మితే మీరు ఆయన బతుకు సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేస్తారా? నా వల్లే సీఎల్పీ పదవి పోయిందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. ఇప్పుడు ఎస్సీ నేతకు సీఎం పదవి ఇవ్వాలని ఆయన ఎందుకు అడగలేదు? సభలో లేని ఎమ్మెల్సీ కవిత గురించి ఎందుకు ప్రస్తావించాలి? ఆడబిడ్డ అయితే.. శత్రువు కుమార్తె అయినా జాలి చూపే సమాజం మనది. మమ్మల్ని అవమానించిన తీరును రాష్ట్రమంతా గమనించింది. రాష్ట్రంలో, హైదరాబాద్‌లో మహిళలకు భద్రత కరువైంది"అని సబిత అన్నారు.

# తెలుగు రాష్ట్రాలకు విలువైన బడ్జెట్!



140 కోట్ల ప్రజల అమృత్ కాల్ బడ్జెట్

ఈ బడ్జెట్ వికసిత్ భారత్ కోసమని స్పష్టమవుతోంది. తొమ్మిది కీలక ఆవిష్కరణల ద్వారా, స్వల్పకాలిక ప్రాధాన్యతలను కోల్పోకుండా దేశ దీర్ఘకాలిక అభివృద్ధి లక్ష్యాలను నెరవేర్చడానికి ఇది రోడ్‌మ్యాప్‌ను రూపొందించింది. వికసిత్ భారత్ కలలో ప్రతి భారత పౌరుడు వాటాదారుగా ఉండేలా కేంద్ర బడ్జెట్ నిర్ధారిస్తుంది. దీని ప్రకారం

ఈ సారి కేంద్ర బడ్జెట్‌లో జరిగిన కేటాయింపులు తెలుగు రాష్ట్రాలకు ఊరట కలిగించాయి. ఏపీకి రాజధాని అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు పూర్తి, వెనుకబడిన జిల్లాల ప్రగతికి చేయూత, పారిశ్రామిక అభివృద్ధికి సహకారం వంటివి అందించింది కేంద్రం. ఇక తెలంగాణకి స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నిధులు, అమృత్ పథకానికి, ఆవాస్ యోజన పథకాలకు నిధులు పెంపు, ఐటీ అప్‌గ్రేడేషన్, ఏకలవ్య పాఠశాలలకు భారీగా నిధులు కేటాయించారు. మొత్తంగా చూస్తే ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌లో కన్నా తెలంగాణకి అధికంగా కేటాయింపులు జరిగాయి. భారతదేశం ప్రపంచంలోని అన్ని ప్రధాన ఆర్థిక వ్యవస్థలలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నది. గత మూడు సంవత్సరాలుగా 8 శాతం నిరంతర వృద్ధి రేటు సాధించడం గర్వించదగిన విషయం. ఈ బడ్జెట్ రాబోయే ఐదేళ్లకు మార్గాన్ని నిర్దేశించటమే కాకుండా, 2047 నాటికి భారతదేశం స్వాతంత్ర్యం పొంది 100 సంవత్సరాలు పూర్తిచేసుకునే సమయానికి అభివృద్ధి చెందిన భారత్‌గా రూపాంతరం చెందడానికి మార్గనిర్దేశకంగా ఉన్న అమృత్ కాల్ బడ్జెట్.

నిధులు అన్ని వర్గాల ప్రజల వద్దకు చేరుకున్నాయి. ఆర్థిక వ్యవస్థ ఎదుర్కొంటున్న బహుముఖ సమస్యలు పరిష్కరించబడ్డాయి. రైతులు, మధ్యతరగతి, యువత, మహిళలు, ఎంఎస్ఎంఈలు, బలహీన వర్గాల వారందరినీ బడ్జెట్ ప్రకటనల్లో చేర్చటం హర్షణీయం. ఈ బడ్జెట్‌లో, సాహసోపేతమైన వ్యవసాయ, గ్రామీణ అభివృద్ధి ఊపందుకుంటుంది. వ్యవసాయ ఉత్పాదకతను మెరుగుపరచడంలో కీలకమైన వ్యవసాయరంగంపై వ్యయంలో పెనుగంతు ఉపశమనం ఇస్తుంది.

### తెలుగు రాష్ట్రాలపై వివక్ష లేదు!

ఈ బడ్జెట్ రెండు తెలుగు రాష్ట్రాలకు విలువైనది. విభజన అనంతరం గత పదేళ్లలో ఈసారి కేంద్ర బడ్జెట్లో జరిగిన కేటాయింపులు ఆంధ్రప్రదేశ్‌కి ఊరట కలిగించేవిగా ఉన్నాయి. రాజధాని అభివృద్ధి, పోలవరం ప్రాజెక్టు పూర్తి, వెనుకబడిన జిల్లాల ప్రగతికి చేయూత, పారిశ్రామిక అభివృద్ధికి సహకారం తదితర నిర్ణయాల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య మంచి సహకారం ఉందనే సంకేతం స్పష్టమయింది. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రకటించడమే కాకుండా నిధులు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించడం శుభపరిణామం. రాజధాని అమరావతి నిర్మాణానికి ఈ ఏడాది 15 వేల కోట్లు రూపాయలు కేటాయించడం, దేశీయ విదేశీయ ఏజెన్సీల ద్వారా ఆర్థిక వనరులను రాజధాని నిర్మాణానికి సమకూరుస్తామని ప్రకటించడం హర్షణీయం. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక వాడల అభివృద్ధి కోసం అవసరమైన నిధులు సమకూర్చడం ద్వారా రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలకు ఉపాధి అవకాశాలు రావడానికి ఈ బడ్జెట్ ఊతం ఇస్తుంది. ఇక కేంద్ర బడ్జెట్లో తెలంగాణకి వస్తే స్మార్ట్ సిటీ ప్రాజెక్టుకు నిధులు, అమృత్ పథకానికి నిధుల పెంపు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన నిధులు పెంపు, మారుమూల ప్రాంతాలకు రోడ్లు, రాష్ట్రంలో ఐటీ అప్‌గ్రేడేషన్, థీమ్ బేస్ట్ టూరిస్ట్ సర్క్యూట్లకు నిధులు, ఏకలవ్య పాఠశాలలకు భారీగా నిధులు, జాతీయ ఆరోగ్య మిషన్ నిధులు ఇచ్చారు. మొత్తంగా చూస్తే ఓటాన్ ఎకౌంట్ బడ్జెట్‌లో కన్నా తెలంగాణకి అధికంగా కేటాయింపులు జరిగినట్లు తెలుస్తోంది.

### భారీగా రైల్వే కేటాయింపులు..

ఇక రైల్వే కేటాయింపులు గమనిస్తే, ఈ బడ్జెట్‌లో ఏపీ, తెలంగాణ రైల్వేలకు భారీగా నిధులను కేటాయించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఈ ఏడాది రైల్వేలకు రూ.9,151 కోట్లు కేటాయించారు. వంద శాతం రైల్వే లైన్ల విద్యుద్దీకరణ జరిగింది. రూ.73,743 కోట్లతో రైల్వే ప్రాజెక్టు పనులు కొనసాగు తున్నాయి. అమృత్ పథకం కింద 73 రైల్వే స్టేషన్ల అభివృద్ధి జరుగుతుంది. అమరావతి రైల్వే ప్రాజెక్టు పనులు పురోగతిలో ఉన్నాయి. అమరావతిని అనుసంధానిస్తూ 56 కి.మీ మేర రూ.2,047 కోట్లతో ప్రాజెక్టు కేటాయింపు. ఇక విశాఖలో రైల్వే జోన్ ఏర్పాటుకు స్థలం కేటాయింపుపై రాష్ట్ర ప్రభుత్వం చొరవ తదితర అంశాలు ఆంధ్రప్రదేశ్‌కి దక్కాయి. తెలంగాణకి వస్తే తెలంగాణలో రైల్వే లైన్ల విద్యుద్దీకరణ వంద శాతం పూర్తయింది. రూ.32,946 కోట్లతో రైల్వే ప్రాజెక్టులు నడుస్తున్నాయి. అమృత్ పథకం కింద 40 రైల్వే స్టేషన్లు పూర్తిగా అభివృద్ధి జరిగాయి. తెలంగాణ పూర్తిగా 100% ఎలక్ట్రిఫైడ్ రైల్వే లైన్లు ఉన్న రాష్ట్రంగా రూపాంతరం చెందింది. 437 అండర్ పాస్ ప్రాజెక్ట్‌లు పూర్తయ్యాయి. చర్లపల్లి రైల్వే స్టేషన్ నిర్మాణ పనులు పూర్తి అయ్యాయి. మొత్తంగా చూస్తే తెలంగాణకు రైల్వే బడ్జెట్ రూ. 5,336 కోట్లు కేటాయించడం హర్షణీయం.

# 317 జీవో సంకెళ్లు తెంచండి!




గత ప్రభుత్వం రెండేళ్ల క్రితం విడుదల చేసిన 317 ఉత్తర్వుల బలవంతపు బదిలీలు ఉద్యోగ ఉపాధ్యాయులకు అయిన వాళ్లని దూరం చేసి పొరుగు జిల్లాలో పరాయి వారీగా ఉద్యోగ బాధ్యతలు కొనసాగించేటట్లు చేసింది. స్థానికేతరులను తరిమేందుకు ప్రత్యేక రాష్ట్ర ఉద్యమం చేసిన వారిని స్థానికేతరులను చేసింది. కన్నీరు లేని తెలంగాణ కావాలనుకుంటే కట్టుబట్టలతో వేరే జిల్లాలకు వెళ్లేటట్టు చేసింది. జీవితం కోసం చేసే ఉద్యోగం కేవలం జీతం కోసమే చేసే విధంగా పరిస్థితులను కల్పించింది. ఈ జీవో స్థానికతను పరిగణలోకి తీసుకోకుండా కేవలం సీనియార్టీని ఆధారంగా చేసుకొని నూతన జిల్లాలకు జూనియర్ ఉద్యోగ ఉపాధ్యాయులను బలవంతంగా అలకేషన్ చేశారు. ఈ ఉత్తర్వును రద్దు చేయాలని గత రెండేళ్లుగా బాధితులు అనేక రూపాలలో పోరాటం చేస్తున్నారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 317 జీవో సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు ప్రయత్నాలు మొదలుపెట్టినది. ఈ సందర్భంగా జీవో 317ను రద్దుచేసి ఉద్యోగ ఉపాధ్యాయులను తమ స్థానిక జిల్లాలకు కేటాయించాలని బాధితులు కోరుతున్నారు.

### స్థానికత ప్రస్తావన లేకుండానే..

గత రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి రాష్ట్రంలో అమల్లో ఉన్న రాష్ట్రపతి ఉత్తర్వులను రద్దు చేస్తూ నూతన ప్రెసిడెన్షియల్ ఆర్డర్-18 ని 2018 ఆగస్టు 29న వెలువరించింది. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు నెంబర్ 128ని విడుదల చేసి 33 జిల్లాలతో కూడిన నూతన జోనల్ వ్యవస్థను ఏప్రిల్ 2021 నుండి అమల్లోకి తెచ్చింది. ఆ తర్వాత ప్రభుత్వ శాఖల వారీగా పోస్టులు, లోకల్ క్యాడర్ క్లాసిఫికేషన్ ఉత్తర్వులు విడుదల చేసింది. సీనియారిటీ ప్రాతిపదికన 2021 డిసెంబర్ 6న జీవో 317ను అమలుకు తెచ్చి ఉద్యోగ ఉపాధ్యాయుల నిరసన, అసంతృప్తి, ఆవేదన, ఆందోళన మధ్య అలకేషన్ ప్రక్రియ పూర్తి చేసింది. ఉద్యోగ ఉపాధ్యాయుల నుండి ఒక్కరోజులో ఆప్షన్లు తీసుకొని సీనియార్టీ జాబితాలు సమగ్రంగా తయారు చేయకుండానే అలకేషన్ ప్రక్రియ చేపట్టడంతో స్థానికేతర జిల్లాల్లో ఆ రోజు నుండి బాధితులకు కష్టాలు మొదలయ్యాయి. 317 బాధితులలో చాలామంది ఉద్యోగ ఉపాధ్యాయులు రోజు ఉదయం 4-5 గంటలకు బయలుదేరి సుమారు 100-300 కిలోమీటర్లు ప్రయాణం చేసి రాత్రి 8-9 గంటలకు ఇంటికి చేరుకుంటున్నారు. దీంతో వారి పిల్లల ఆలనా పాలన చూసేవారు కరువయ్యారు. ఆరోగ్యం సరిగా లేని తల్లిదండ్రులు అత్తమామలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పైగా దూర ప్రయాణం వలన అలసట వెరసి బోధన సామర్థ్యం నాణ్యతపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. ఈ జీవో కారణంగా రాష్ట్రంలో ఇప్పటివరకు దాదాపుగా 36 మంది ఉద్యోగ ఉపాధ్యాయులు తనువు చాలించారు. దీనిని రద్దు చేయ మని గత ప్రభుత్వ హయాంలో మంత్రులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదు.

### అప్పుడే ప్రశాంతంగా పని చేయగలరు!


317 బాధితుల ఆందోళనలను గమనించిన నూతన రాష్ట్ర ప్రభుత్వం అందుకు తగిన రీతిలో చర్యలు చేపడుతున్నది. ఎన్నికల సమయంలో 317 సమస్యను మ్యానిఫెస్టోలో ఒక అంశంగా చేర్చిన నూతన రాష్ట్ర ప్రభుత్వం ఈ సమస్య పరిష్కారం కోసం వైద్య ఆరోగ్య శాఖ మంత్రి రాజనర్సింహ చైర్మన్‌గా, మరో ఇద్దరు మంత్రులైన శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్‌లను సభ్యులుగా చేర్చి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేసింది. ఈ సబ్ కమిటీ మొదటి సమావేశంలోనే 317 జీవో బాధితుల కోసం ప్రత్యేక గ్రీవెన్స్ పోర్టల్ రూపొందించింది. జూన్ 30 వరకు బాధితులు ఈ పోర్టల్ ద్వారా దరఖాస్తులు చేసుకున్నారు. అన్నీ కేటగిరీల్లో మొత్తం 52,235 దరఖాస్తులు బదిలీ చేయమని వచ్చాయి. ఇందులో విద్యాశాఖకు సంబంధించినవే 20,209 దరఖాస్తులు. రాష్ట్రపతి ఉత్తర్వుల అమలు కోసం విడుదలైన 124లోని పేర-4లో 1-7 అంశాల వరకు పేర్కొన్న విషయాలలో స్థానికత అంశం ఉంది. కావున ఉద్యోగ ఉపాధ్యాయులను సొంత జిల్లాలకు కేటాయించాలని బాధితులు కోరుతున్నారు. స్పౌజ్, నాన్ స్పౌజ్ అనే తేడా లేకుండా స్థానిక జిల్లాలకు దూరమైన ఉద్యోగులు ఉపాధ్యాయులందరికీ అవసరమైతే సూపర్ న్యూమ రరీ పోస్టులు మంజూరు చేసి సొంత జిల్లాలకు తిరిగి పంపించాలి. ఉద్యోగ ఉపాధ్యాయులు మానసికంగా ప్రశాంతంగా ఉన్నప్పుడు మాత్ర మే సంతోషంగా పనిచేయగలరు. వారిని ప్రశాంతంగా పనిచేసేటట్లు చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే. అందుకు అనుగుణంగా తగు చర్యలు తీసుకొని 317 బాధిత ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలి.

# ఈ ప్రయాణం జీవితాన్ని మారుస్తుంది!



నాకు జీవితంలో ఏమి చెయ్యాలో అర్థం కావట్లేదు. అలాగే దేనిమీదా ఇంట్రెస్ట్ ఉండట్లేదు. ఇప్పుడు నేను ఏమి చెయ్యాలి? అనే ప్రశ్న వయసు ఉడిగిన తర్వాత చాలా మందికి ఎదురవుతూనే ఉంటుంది. దీనికి పరిష్కారం ఒకటే.. ఏదో ఒక పని కల్పించుకోవడం. ఇలా చేయడం వల్ల ఏం ఉపయోగం అని మీకు అనిపించవచ్చు. కానీ జీవితంలో వారం రోజులు మీ అన్ని పనులు పక్కన పెట్టి మన చుట్టూ ఉన్న పరిసరాల్లో వ్యక్తుల జీవన స్థితిగతులను, ఆరోగ్య పరిస్థితులను గమనిస్తూ పోండి. మొదటి రోజు.. ప్రభుత్వ ఆసుపత్రిలోని ఓపి వార్డ్‌కి వెళ్లి ఓపి రాయించుకుని కూర్చోండి. ఏమీ చెయ్యొద్దు. అక్కడ ఉన్నవారిని గమనించండి. రోగాలతో బాధపడేవారూ, వారి ఆర్థిక స్థితిగతులు, అక్కడి చుట్టూ పరిసరాలు చూడండి. మాట కలిపే మనసు మీకు ఉంటే వారి వ్యధనంతా మీ ముందు ఉంచుతారు. అన్నీ విని ఏం చేయకుండా వెళ్లిపొండి. రెండో రోజు... ఒక పూట అనాథ శరణాలయానికి మరో పూట వృద్ధాశ్రమానికి వెళ్లండి. ఒకరు ఎవరికి పుట్టామో తెలియని వారు మరొకరు ఎవరి కోసం ఇంతకాలం బతికారో తెలియని వారు. జీవితానికి మొదటి పుటలో ఒకరుంటే చివరి మజిలీ దగ్గరలో మరొకరు ఉన్నారు. వాళ్ల అవసరాలు తెలుసుకోండి, సాధకబాధకాలు వినండి. ఇక్కడ ఒక్కొక్కరిది ఒక్కో కథ!! కళ్ల నీళ్లు పెట్టకుండా ఇంటికి వెళ్లగలరేమో వెళ్లండి. మూడో రోజు... డబ్బులు, మొబైల్ లేకుండా ఒక కొత్త చోటుకు వెళ్లి ఒక రోజంతా మొత్తం తిరగండి, తినండి!! డబ్బు లేకుండా ఎలా అన్న అనుమానం వచ్చింది కదా... సహాయం అడగండి ఆకలి వేస్తుంది. తినడానికి ఏదైనా పెట్టండి అని ప్రాంక్ వీడియోలు చూస్తూ ఉంటాం కదా అలా ఏ అరటి పళ్ల బండివాడినో, టిఫిన్ బండివాడినో అడిగి తినండి. మీ జీవితంలో అంత రుచికరమైన భోజనం ఎప్పుడూ చేసి ఉండరు. ఉచితంగా వచ్చినందుకు కాదు.. మంచి మనసుతో పెట్టినందుకు!!. నాలుగవ రోజు... స్మశానం దగ్గరకు వెళ్లండి. భారంగా చేరుకున్న ఒక(రి) అంతిమయాత్ర ఎదురవుతుంది. మాట కలపాలన్నా గొంతు నుండి బయిటికి ఏమీ రాదు. అప్పటికే ఒకలాంటి స్మశాన వైరాగ్యం మిమ్మల్ని చుట్టుకొని ఉంటుంది కనుక మౌనంగా ఇంటికి వెళ్లిపొండి. ఐదవ రోజు ఎక్కడికైనా ఒక ప్రశాంతమైన వాతావరణం ఉన్న చోటుకి వెళ్లండి. మనుషులు, కాలుష్యానికి దూరంగా ప్రకృతికి దగ్గరగా ఉండే చోటుకు వెళ్లి మౌనంగా మీతో మీరు ఉండండి. ఆరవ రోజు... మొదటి ఐదు రోజులు మీకు కలిగిన అనుభవాన్ని ఒక పుస్తకంలో రోజుల వారీగా రాయండి. వీలైతే రోజు మొత్తం మౌనంగా ఉండండి. మీ మనసులో ఉన్న సందేహాలు, బాధ, సంశయం ఏదైనా మొత్తం అక్షర రూపంలో పెట్టండి. ఏడవ రోజు... గుడికి వెళ్లండి..108 ప్రదక్షిణలు చేసి దైవ దర్శనం చేసుకోండి, ఆ గుడి ప్రాంగణంలో మౌనంగా కూర్చుని ధ్యానం చేయండి. మీరు బతుకుతున్న సౌకర్యవంతమైన జీవితాన్ని ఇచ్చిన భగవంతుడికి కృతజ్ఞత తెలపండి. ఇలా చేయడం వల్ల ఏం ఉపయోగం అని మీకు అనిపించవచ్చు. కానీ ఈ ఏడు రోజుల ప్రయాణంలో మీరు తెలుసుకున్న, చూసిన ప్రపంచానికి..మీరు బతుకుతున్న ప్రపంచానికి మధ్య తేడా ఏమిటో తెలుస్తుంది. అప్పటివరకూ మీరు చూసిన ప్రపంచంలో మీరు చూడలేకపోయిన మరో కొత్త, అందమైన ప్రపంచం ఉందని తెలుసుకుంటారు. ఏది విలువైనదో ఏదికాదో తెలుస్తుంది. మీ దగ్గర ఉన్నది ఏమిటో అర్థమవుతుంది. మీ వంతుగా లేని వారికి ఏం చేయాలో అర్థం అవుతుంది. జీవితం మిమ్మల్ని మీకు కొత్తగా పరిచయం చేస్తుంది. మీ అస్తిత్వానికి అర్థం తెలుసుకుని అది ప్రపంచానికి తెలిసేలా చేయాలన్న సంకల్పం పుడుతుంది. మీలో ఇటువంటి ఆలోచన పుట్టినప్పటి నుండీ మీ జీవితం మీద మీకు శ్రద్ధ, ఆసక్తి పెరుగుతుంది. ఏం చేయాలో తెలియని అయోమ యస్థితి నుండి ఇది చెయ్యాల్సింది అన్న ఆశయం పుడుతుంది. చేసే పని నచ్చుతుంది. నిజానికి మీ పనినీ, జీవితాన్ని, మీ చుట్టూ ఉన్న వారిని కూడా ప్రేమించడం మొదలు పెడతారు.

# స్టాఫ్ నర్సు ఉద్యోగాల పేరిట సైబర్ నేరగాళ్ల మోసాలు



జనగామ జిల్లాలో స్టాఫ్ నర్సు ఉద్యోగాల పేరిట సైబర్ నేరగాళ్ల మోసాలకు పాల్పడుతున్నారు.బాధితుల వద్ద నుండి అధిక మొత్తంలో ఆన్లైన్ లావాదేవీ ద్వారా కేటుగాళ్లు డబ్బులు గుంజుతున్నరు. 2024 ఫిబ్రవరిలో జనగామలో స్టాఫ్ నర్స్ ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో,స్టాఫ్ నర్స్ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకున్న వారికి స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యారంటూ ఫోన్ చేసి ఫేక్ మెయిల్ ఐడి తో ఆర్డర్ కాపీని పంపి సైబర్ నేరగాల్లో నమ్మ బలికిస్తున్నారు.నిజమేనని నమ్మి ఇంటర్వ్యూ కొరకు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు క్యూ కాడుతున్నారు.తీరా అక్కడ ఎలాంటి ఉద్యోగాలు,ఇంటర్వ్యూలు లేవని అధికారులు తెలియజేయడంతో అభ్యర్థులు కంగు తింటున్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ కు చెందిన ఓ మహిళకు ఇదే తరహాలో ఫోన్ చేసి స్టాఫ్ నర్స్ ఉద్యోగానికి సెలెక్ట్ అయ్యారని చెప్పి,ఒక ఫేక్ మెయిల్ ఐడి పేరుతో నకిలీ ఆర్డర్ కాపీని పంపించారు, ఆర్డర్ కాపీ రిజెక్ట్ చేస్తామని, ఉద్యోగం కొరకు 75 వేలు రూపాయలు చెల్లించాలంటూ అడగడంతో ఫోన్ పే ద్వారా డబ్బును ఫైబర్ నేరగాళ్ల ఖాతాలో జమ చేసింది. ఇంటర్వ్యూ కొరకు జిల్లా వైద్యారోగ్య శాఖ కార్యాలయానికి వెళ్ళగా అక్కడ ఎలాంటి ఇంటర్వ్యూలు లేవని అధికారులు తెలియజేయడంతో సదరు మహిళ మోసపోయానని తెలిసి సైబర్ క్రైమ్ లో ఫిర్యాదు చేసింది.ఈ విషయంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నారు. డిసిపి రాజమహేంద్ర నాయక్ మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి సైబర్ నేరాలకు సంబంధించిన ఫోన్ కాల్స్,మెసేజ్ కి స్పందించొద్దని తెలిపారు. ముఖ్యంగా ఉద్యోగాల పేరిట వస్తున్న ఫోన్ కాల్స్ మోసాలకు గురికాకుండా ఉండేందుకు 100 డయల్ లేదా 1930 టోల్ ఫ్రీ కి సమాచారం అందించాలని తెలిపారు..

## తక్షణమే లెబనాన్‌ను విడిచి పెట్టాలని భారతీయులకు కేంద్రం హెచ్చరిక



పశ్చిమాసియాలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం అప్రమత్తం అయింది. తక్షణమే లెబనాన్‌ను ఖాళీ చేయాలని భారతీయ పౌరులకు కేంద్రం సూచించింది. లెబనాన్-ఇజ్రాయెల్ మధ్య ప్రస్తుత పరిస్థితులు నివురుగప్పిన నిప్పులా ఉంది. అంతేకాకుండా ఇటీవల ఇరాన్‌లో హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియా హత్య తర్వాత మరింత కఠినమైన పరిస్థితులు ఉత్పన్నమయ్యాయి. హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై దాడి చేయాలనే ఇరాన్ ప్రణాళిక రచించింది. దీంతో ఏ క్షణంలో ఏం జరుగుతుందో తెలియని ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో తక్షణమే భారతీయులు లెబనాన్‌ను ఖాళీ చేయాలని కేంద్రం సూచించింది. ఇక తప్పని పరిస్థితులు ఉంటే అత్యంత జాగ్రత్తలు తీసుకోవాలని హితవు పలికింది. బీరూట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు జరపాలని కేంద్రం సూచించింది. లెబనాన్‌లోని భారతీయ పౌరుల కోసం ఎంబసీ ఎమర్జెన్సీ నంబర్ ఏర్పాటు చేసింది. భారత్‌తో పాటు అమెరికా, ఆస్ట్రేలియా, యూకే సహా పలు దేశాలు తమ పౌరులను లెబనాన్ విడిచి వెళ్లాలని కోరాయి. తమ పౌరులకు లెబనాన్ నుంచి త్వరగా వెళ్లిపోవాలని సూచిస్తూ సలహాలు జారీ చేశాయి. ఇజ్రాయెల్‌లోని గోలన్ హైట్స్‌లో గత శనివారం హెజ్‌బొల్లా దాడితో ఫుట్‌బాల్ ఆడుతున్న 12 మంది చిన్నారులు, యువత మృతి చెందారు. దీంతో తీవ్ర ప్రతీకార దాడులు తప్పవని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహూ హెచ్చరించారు. లెబనాన్‌పై ఇజ్రాయెల్ ఏ క్షణమైనా దాడిచేయవచ్చని అంతర్జాతీయ మీడియా వర్గాలు సైతం పేర్కొన్నాయి. ఈ క్రమంలో ఉగ్రవాద సంస్థ కమాండర్ ఫాద్ షుక్ర్, ఆ సంస్థ స్థావరాలు లక్ష్యంగా ఇజ్రాయెల్ కిపణులతో దాడిచేసింది. ఈ దాడిలో హెజ్‌బొల్లా సీనియర్ మిలిటరీ కమాండర్ ఫాద్ షుక్ర్ మృతి చెందాడు. షుక్ర్ మృతిని హెజ్‌బొల్లా ధ్రువీకరించింది. ఆ తర్వాత కొద్ది గంటలకే ఇరాన్‌లో ఉన్న హమాస్ అగ్రనేత ఇస్మాయిల్ హనియాను ఇజ్రాయెల్ హత్య చేసింది. హనియా హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై ప్రత్యక్ష దాడి చేయాలని ఇరాన్ అగ్రనేత అయతుల్లా అలీ ఖమేనీ ఆదేశాలు జారీ చేశారు. మరోవైపు అక్టోబర్ 7 మెరుపు దాడులకు ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న హమాస్ సైనిక విభాగాధిపతి మహ్మద్ డెయిఫ్‌ను హత్య చేసినట్లు తాజాగా ఇజ్రాయెల్ ధ్రువీకరించింది. దీంతో ఆ ప్రాంతంలో పరిస్థితులు ఆందోళనకరంగా మారాయి.

## ఉత్తర కొరియాను ముంచెత్తిన భారీ వరదలు.. స్వయంగా రంగంలోకి దిగిన కిమ్



ఉత్తర కొరియాను భారీ వరదలు ముంచెత్తాయి. కొన్ని రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పెద్ద ఎత్తున పొలాలు, ఇళ్లు నీట మునిగాయి. వేలాది మంది నిరాశ్రయులయ్యారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా ఎమర్జెన్సీని అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ ప్రకటించారు. ఇక కిమ్.. స్వయంగా విపత్తు సహాయక చర్యల్లో భాగస్వామి అయ్యారు. రెస్క్యూ సిబ్బందితో పాటు బోటులో వెళ్లి వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు మీడియాలో ప్రచారం కావడంతో వైరల్‌గా మారాయి. ఇదిలా ఉంటే దాయాది దేశం దక్షిణ కొరియా.. విపత్కర పరిస్థితుల్లో.. ఉత్తర కొరియాకు సాయం చేసేందుకు ముందుకొచ్చింది. భీకర వరదలతో అతలాకుతలమైన ఉత్తరకొరియాకు మానవతా సాయం అందిస్తామని దక్షిణ కొరియా ప్రకటించింది. బాధితులను ఆదుకునేందుకు సహాయ సామగ్రిని అందజేస్తామని వెల్లడించింది. ఎలా సరఫరా చేయాలన్న దానిపై చర్చించేందుకు తక్షణమే స్పందించాలని ఉత్తరకొరియా రెడ్ క్రాస్ సంస్థను కోరింది. అయితే దీనిపై కిమ్ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాలేదు. ఇక భారీ వర్షాల కారణంగా బుధవారం 4100 ఇళ్లు ధ్వంసమయ్యాయి. 7,410 ఎకరాల పంటకు నష్టం వాటిల్లింది. చైనా సమీపంలోని సినాయ్జు, యిజు పట్టణాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. అయితే ప్రాణ నష్టంపై కిమ్ సర్కారు ఇంకా ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. విపత్తు సహాయక చర్యల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులను కఠినంగా శిక్షించాలని కిమ్ జోంగ్ ఉన్ ఆదేశించినట్లు తెలుస్తోంది.

## తెలంగాణ ప్రజలకు గుడ్‌న్యూస్.. కొత్త రేషన్ కార్డులకు కేబినెట్ ఆమోదం



గంటన్నర పాటు సాగిన తెలంగాణ కేబినెట్ సమావేశం ముగిసింది. సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో మంత్రివర్గం పలు కీలకమైన నిర్ణయాలు తీసుకుంది. ధరణి పోర్టల్ పేరు 'భూమాత'గా మారుస్తూ కేబినెట్ నిర్ణయించింది. జాబ్ క్యాలెండర్‌కు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రేషన్ కార్డుల కోసం కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేస్తూ నిర్ణయం తీసుకుంది. కొత్త రేషన్ కార్డులు ఇచ్చేందుకు కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసింది. కేబినెట్ సబ్ కమిటీలో డిప్యూటీ సీఎం భట్టి, ఉత్తమ్ , దామోదర రాజనర్సింహ ఉన్నట్లు తెలుస్తోంది. క్రికెటర్ సిరాజ్, బాక్సర్ నిఖత్ జరీన్‌లకు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించినట్లు సమాచారం. జీహెచ్ఎంసీలో ఔటర్ గ్రామాల విలీనానికి కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. మంత్రులు సీతక్క, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్ ఈ కమిటీలో సభ్యులుగా ఉంటారు. అంతేకాకుండా.. జాబ్ క్యాలెండర్‌కు కూడా కేబినెట్ ఆమోదం తెలిపింది. రేపు సభలో జాబ్ క్యాలెండర్‌ను సీఎం రేవంత్ రెడ్డి విడుదల చేయనున్నారు.

## ఏఐటీయూసీ పోరాటాల ఫలితమే వేతనం రిలీజ్ చేసిన ప్రభుత్వం జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా



హైదరాబాద్ జిల్లా(గౌతం న్యూస్): ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్యక్రమం కోఠి కమిషనర్ కార్యాలయం దగ్గర 30-7-2024 మహధర్నా చేయడం ద్వారా పోరాటాల ఫలితం వల్లే మొట్ట మొదటి సారి 31 జులై 2024 రోజున జులై వేతనాలు అందరికీ 17, 514 జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులకు క్రెడిట్ చేయడం. వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ జాతీయ ఆరోగ్య మిషన్ డైరెక్టర్ అయిన కమిషనర్ ఆర్.వీ. కర్ణన్ ప్రత్యేక ధన్యవాదాలు మరియు కృతజ్ఞతలు

# లెదరు బ్యాగూ... బ్రీఫు కేసూ...





ప్రభుత్వాలు మొదలుకొని సామాన్యుల వరకూ ఈ రోజున చాలా విరివిగా వాడుతున్న మాట, 'బడ్జెట్'. వ్యక్తిగత స్థాయిలో గృహస్థు, లేదా గృహిణి ఎప్పటికప్పుడు జమా, ఖర్చులు బేరీజు వేసుకుంటూ ఒడుపుగా సంసారాన్ని నడపడం కూడా బడ్జెట్ కూర్పు లాంటిదే. ప్రభుత్వాల స్థాయిలో అయితే ఏడాది కాలానికి సరిపోయే ఆదాయ, వ్యయాల ప్రణాళికకు పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతుంది. అది యావద్దేశ ప్రజల జీవన స్థితిగతులతో ముడిపడి ఉంటుంది కనుక అన్ని వర్గాలవారూ దానికోసం చకోరపక్షులవుతారు. తీరా వచ్చాక ఆశాభంగాలూ ఉంటాయి, ఆశోద్దీపనలూ ఉంటాయి. ఆ విధంగా బడ్జెట్ ఆర్థికాంశాల కూర్పే కాదుబీ ఆశ నిరాశల కలగలుపు కూడా! కిందటి వారమే కేంద్రం స్థాయిలో మరో బడ్జెట్ సమర్పణ ముగిసింది కానీ, దానిపై చర్చ కొనసాగుతూనే ఉంది. బడ్జెట్ అనే మాట ఎలా పుట్టిందో తెలుసుకోవడమూ ఆసక్తిదాయకమే. లాటిన్‌లో తోలుసంచీని 'బుల్గా' అనేవారు. ఆ మాటే ఫ్రెంచిలో 'బూజ్', 'బగెట్' అయింది. వాటినుంచే 'బడ్జెట్' పుట్టి 15వ శతాబ్ది నుంచి ప్రచారంలోకి వచ్చింది. ఆదాయ, వ్యయాల ముందస్తు ప్రకటన అనే అర్థంలో ఈ మాటను మొదటిసారి 1733లో ఉపయోగించారట. కోశాగార మంత్రి తన ద్రవ్య ప్రణాళికను ఉంచుకునే తోలుసంచీ 'బడ్జెట్' అనే మాటను ప్రపంచానికి అందించింది. ఈ రోజున విరివిగా వాడే 'వాలెట్', 'పౌచ్'లు కూడా బడ్జెట్ అనే తోలుసంచీకి లఘురూపాలే. 14వ శతాబ్ది నుంచి వాడుకలో ఉన్న 'వాలెట్'కు వస్తువులను చుట్టబెట్టేదని అర్థం. ఇది 'వెల్' అనే ప్రోటో-ఇండో-యూరోపియన్ మూలం నుంచి వచ్చింది. విశేషమేమిటంటే, సంస్కృతంలో 'వలతే', 'వలయం' అనే మాటల మూలాలు కూడా 'వెల్'లోనే ఉన్నాయని భాషావేత్తలు అంటారు. 'పౌచ్' అనే మాటే రకరకాల రూపాల మీదుగా 'ప్యాకెట్' అయింది. బడ్జెట్ అనబడే తోలుసంచే బడ్జెట్ రోజున నేటి ఆర్థికమంత్రులు చేతుల్లో బ్రీఫ్ కేస్‌గా మారిన సంగతిని ఊహించడం కష్టం కాదు. బడ్జెట్ వివరాల గోప్యతకు సంకేతంగా కూడా దానిని తీసుకోవచ్చు. ఆధునిక కాలంలో మన దేశంలో బడ్జెట్ సంప్రదాయం 1860లో మొదలైందనీ, నాటి బ్రిటిష్ ప్రభుత్వంలో భారత ఆర్థికమంత్రిగా ఉన్న జేమ్స్ విల్సన్ దానికి నాంది పలికారనీ చరిత్ర చెబుతోంది. స్వతంత్ర భారతంలో తొలి బడ్జెట్ సమర్పకులు ఆర్.కె.షణ్ముగం చెట్టి కాగా, బడ్జెట్‌కు నేటి రూపూ, రేఖా కల్పించిన ఆర్థిక పండితుడు పి.సి.మహలనోబిస్. అయితే, చరిత్ర కాలానికి వెళితే, మౌర్యుల కాలంలోనే ఒక ఏడాదికి సరిపోయే బడ్జెట్‌నూ, గణాంకాలనూ కూర్చేవారని చరిత్ర నిపుణులంటారు. ఆ కాలానికే చెందిన కౌటిల్యుని అర్థశాస్త్రం దానికి ఆధారం. కాకపోతే, అప్పట్లో ఏడాదికి 354 రోజులు. గురుపూర్ణిమగా చెప్పుకునే ఆషాఢ పూర్ణిమ నుంచి సంవత్సరాన్ని లెక్కించేవారు. నేటి బడ్జెట్ తరహా కూర్పే ఇంచుమించుగా అర్థశాస్త్రంలోనూ కనిపిస్తుంది. అర్థమంటే డబ్బు కనుక అర్థశాస్త్రం కేవలం ఆర్థిక విషయాలే చెబుతుందనుకుంటారు కానీ, కౌటిల్యుని ఉద్దేశంలో అర్థమంటే, మనుషుల జీవన విధానానికీ, వారు నివసించే భూమికీ చెందిన అన్ని విషయాలనూ చెప్పేదని- ప్రసిద్ధ సంస్కృత పండితుడు, అర్థశాస్త్ర వ్యాఖ్యాత పుల్లెల శ్రీరామచంద్రుడు అంటారు. అర్థశాస్త్రం ప్రకారం నాటి బడ్జెట్ సంవత్సరాన్ని 'రాజవర్షం' అనేవారు. నేటి ఆర్థికమంత్రిని పోలిన అధికారిని 'సమాహర్త' అనేవారు. ఏయే ఆదాయ వనరు నుంచి ఎంత ఆదాయం రావాలో నిర్ణయించడం, ఆదాయం పెంచడం, ఖర్చు తగ్గించడం అతని బాధ్యత. 'ఆయముఖాలు' అనే పేరుతో ఆదాయాన్ని వర్గీకరించేవారు. ఆదాయమిచ్చే వస్తువును 'ఆయశరీర' మనేవారు. నగరం, జనపదం, గనులు, సేద్యపు నీటి వనరులు, అడవులు, పశువుల పెంపకం, వర్తక మార్గాలు, వ్యవసాయం, సుంకాలు, జరిమానాలు, తూనికలు, కొలతలు, ప్రవేశానుమతులు (పాస్‌పోర్ట్‌లు), మద్యం, దారం, నెయ్యి, ఉప్పు, ఖనిజాలు, రంగురాళ్ళు, బంగారపు పని, కళారంగం, ఆలయాలనే కాకబీ ఆ కాలపు రీతి రివాజులను బట్టి వేశ్యావృత్తిని, జూదాన్ని కూడా ఆదాయ మార్గంగానే చూసేవారు. వీటిలో ఒక్కోదానికీ పర్యవేక్షణాధికారి ఉండేవాడు. మతపరమైన తంతులు, సాయుధ దళాలు, ఆయుధాలు, గిడ్డంగులు, కర్మాగారాలు, కార్మికులు, రాజప్రాసాద నిర్వహణ ప్రభుత్వం ఖర్చు కిందికి వచ్చేవి. రాజుకు వ్యక్తిగత సంపద ఉండేది కానీ, రాచకుటుంబంలోని మిగతా సభ్యులకు జీతాలు చెల్లించేవారు. అయితే, ఆదాయం చాలావరకు వస్తురూపంలో ఉండేది కనుక గిడ్డంగులలో భద్రపరిచేవారు. గిడ్డంగులపై అధికారిని 'సన్నిధాత్రి' అనేవారు. ఇంకా విశేషమేమిటంటే, నేటి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ వ్యవస్థ లాంటిదే అప్పుడూ విడిగా ఉండేది. ఆదాయవ్యయ పత్రాలనూ, లెక్కలనూ తనిఖీ చేసే ఆ విభాగాధికారిని 'అక్షపటలాధ్యక్షుడ'నేవారు. ఇప్పుడున్నట్టు ఆదాయం పన్ను, కార్పొరేట్ పన్ను, పరోక్ష పన్నులు, వడ్డీ రాయితీ వంటివీబీ సాధారణ సేవలు, సామాజిక సేవలు, ఆర్థిక సేవల వంటి వర్గీకరణలూబీ సంక్షేమ స్పృహా అప్పుడూ ఉండేవి. కాకపోతే ఇప్పటిలా అభివృద్ధి కేంద్రితమైన ఆలోచనలు అర్థశాస్త్రంలో లేవని పండితులంటారు. కాలానుగుణమైన తేడాలను అలా ఉంచితే, "ప్రజాహితమే రాజు హితం, ప్రజలకు ప్రియమైనదే రాజుకూ ప్రియమైనది కావా"లనే అర్థశాస్త్ర నిర్దేశం త్రికాల ప్రభుత్వాలకూ వర్తించే తిరుగులేని సూత్రం.

# అపనమ్మకంతో అభివృద్ధి ఎలా



వికసిత భారత్ లక్ష్యమనీ, అందుకు వికసిత రాష్ట్రాలు కీలకమనీ కేంద్రం మాట. అందుకు అవరోధంగా రాజకీయంగా వివక్ష కొనసాగుతోందని రాష్ట్రాల ఆరోపణ. అందుకే, రాష్ట్రాల అభివృద్ధి, నిధుల కేటాయింపునకు కీలకమైన నీతి ఆయోగ్ సమావేశంలో బహిష్కరణల పర్వం కొనసాగడం ఆశ్చర్యం అనిపించదు. ప్రధాని మోదీ అధ్యక్షతన శనివారం సాగిన నీతి ఆయోగ్ గవర్నింగ్ కౌన్సిల్ 9వ భేటీకి ఒకటీ రెండు కాదు... ఏకంగా పది ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల ప్రతినిధులు గైర్హాజరయ్యారు. గత వారం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన 2024-25 కేంద్ర బడ్జెట్‌లో తమ రాష్ట్రాల్లో ప్రాజెక్టులకు తగినన్ని నిధులు కేటాయించలేదంటూ తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక, పంజాబ్, హిమాచల్ ప్రదేశ్, జార?ండ్ రాష్ట్రాల సీఎంలు భేటీని బహిష్కరిస్తే, పశ్చిమ బెంగాల్ పక్షాన హాజరైన ఏకైక ప్రతిపక్ష పాలిత సీఎం మమతా బెనర్జీ సైతం మాట్లాడనివ్వకుండా మైకు ఆపేశారంటూ సమావేశం నుంచి వాకౌట్ చేశారు. అనుకున్నట్టే ఆ భేటీ కేంద్రం, రాష్ట్రాల మధ్య మాటల యుద్ధానికి దారి తీసింది. నీతి ఆయోగ్ ప్రాథమిక లక్ష్యాలు, పనితీరు పైన చర్చకు పురిగొల్పింది. కేంద్ర, రాష్ట్రాలు పరస్పర నిందారోపణలు మాని, నిజమైన సమాఖ్య స్ఫూర్తిని పాటించాల్సిన అవసరాన్ని గుర్తుచేసింది. ఈ నీతి ఆయోగ్ వ్యవస్థ ఎన్డీఏ తెచ్చిపెట్టినదే. తొలిసారి అధికారంలోకి వచ్చినప్పుడు 2014లో కేంద్ర ప్రణాళికా సంఘం స్థానంలో దీన్ని ప్రవేశపెట్టారు. అలా 2015 జనవరి నుంచి ఇది అమలులోకి వచ్చింది. ప్రణాళికా సంఘమైతే పైన కేంద్రం నుంచి రాష్ట్రాలకు ఏకపక్షంగా విధాన నిర్ణయాలు బట్వాడా చేస్తుందనీ, దానికి బదులు కింది అందరినీ కలుపుకొనిపోతూ, రాష్ట్రాల ఆలోచనలకు పెద్దపీట వేసేందుకు ఉపకరిస్తుందనే ఉద్దేశంతో నీతి ఆయోగ్‌ను పెట్టారంటారు. కానీ, ఆచరణలో అందుకు విరుద్ధంగా జరుగుతోందన్నది ప్రధాన విమర్శ. వరుసగా మూడోసారి ఎన్డీఏ సర్కారు ఏర్పడిన తర్వాత ఈ జూలై 16న నీతి ఆయోగ్ మేధావి బృందాన్ని ప్రభుత్వం పునర్వ్యవస్థీకరించింది. ప్రధానమంత్రి మోదీ ఛైర్‌పర్సన్‌గా ఉండే ఈ బృందంలో నలుగురు పూర్తికాలిక సభ్యులతో పాటు, ఎన్డీఏలో భాగస్వాములైన బీజేపీ, దాని మిత్రపక్షాలకు చెందిన 15 మంది కేంద్ర మంత్రుల్ని ఎక్స్-అఫిషియో సభ్యులుగా చేర్చింది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోమ్ మంత్రి అమిత్‌షా తదితరులు అందులో సభ్యులే. ఒకప్పటి ప్రణాళికా సంఘంలోనూ లోపాలున్నా... గ్రాంట్ల విషయంలో గతంలో రాష్ట్రాలతోసంప్రతింపులకు వీలుండేది. కానీ, ఇప్పుడు గ్రాంట్లపై ఆర్థికశాఖదే సర్వంసహాధికారం. ప్రణాళికా సంఘం ఉసురు తీసి వచ్చిన నీతి ఆయోగ్ కేవలం సలహా సంఘమైపోయింది. ఎంతసేపటికీ రాష్ట్రాల స్థానాన్ని మదింపు చేయడానికి కీలకమైన సూచికల సృష్టి మీదే దృష్టి పెడుతోంది. రాష్ట్రాలకూ, ఇతర సంస్థలకూ వనరుల పంపిణీ, కేటాయింపులు జరిపే అధికారం లేని వట్టి ఉత్సవ విగ్రహమైంది. వెరసి, కేంద్ర సర్కార్ జేబుసంస్థగా, పాలకుల అభీష్టానికి తలాడించే సవాలక్ష ఏజెన్సీల్లో ఒకటిగా దాన్ని మార్చేశారు. చివరకు 'సహకార సమాఖ్య' విధానానికి బాటలు వేస్తుందంటూ తెచ్చిన వ్యవస్థ అనూహ్యంగా 'పోటాపోటీ సమాఖ్య' పద్ధతికి దారి తీసింది. చివరకు మేధావి బృందపు పాత్ర ఏమిటన్న దానిపైనా ప్రశ్నలు తలెత్తాయి. వాటికీ సరైన జవాబు లేదు. అపనమ్మకం పెరిగితే వ్యవస్థలో చిక్కులు తప్పవని నీతి ఆయోగ్ భేటీ మరోసారి తేటతెల్లం చేసింది. అభివృద్ధికి సంబంధించిన వైఖరుల్లో పరస్పరం తేడాలున్నా, ప్రధానంగా భౌతిక ప్రాథమిక వసతుల నిర్మాణంపైనే అధికంగా ఖర్చు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ భావనకు సరిపోలేలా రాష్ట్రాలు కృషి చేయాలంటూ నీతి ఆయోగ్ తాజా భేటీలో 20 రాష్ట్రాలు, 6 కేంద్ర పాలిత ప్రాంతాల ప్రతి నిధుల్ని ఉద్దేశించి ప్రధాని నొక్కిచెప్పారు. ఆర్థిక కార్యకలాపాలు చురుకుగా సాగాలంటే ప్రాథమిక వసతుల నిర్మాణం ప్రాధమ్యాంశమని కేంద్రం ఆలోచన. అందుకే, జాతీయ అభివృద్ధి లక్ష్యాల సాధనకు కేంద్రంతో రాష్ట్రాలు చేతులు కలిపి అటు వసతులకూ, ఇటు సంక్షేమానికీ వనరులు అందుకోవాలని ప్రధాని అంటున్నారు. అయితే, రాష్ట్రాల స్థానిక అవసరాలు, ప్రాధాన్యాలు ఎక్కడికక్కడ వేర్వేరు కాబట్టి, చెప్పినంత సులభం కాదది! పైగా, రాష్ట్రాలన్నిటికీ పెద్దపీటనే మాటకు భిన్నంగా ఆచరణలో పాలకపక్షం తమ ప్రభుత్వాలు ఉన్నచోటనే ప్రేమ చూపిస్తోందనే విమర్శ ఉండనే ఉంది. కేంద్ర బడ్జెట్‌ను సైతం అదే సరళిలో రాజకీయమయం చేశారని ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలు ఆరోపిస్తున్నాయి. తమిళనాట చెన్నై మెట్రో రైల్, కేరళలో విళింజమ్ పోర్ట్ సహా పలు కీలక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులకు నిధులివ్వలేదని ఎత్తిచూపుతున్నాయి. ఈ అనుమానాలు, ఆరోపణలకు సంతృప్తికరమైన సమాధానాలు కేంద్రం వద్ద లేవు. అదే సమయంలో తాగునీరు, విద్యుచ్ఛక్తి, ఆరోగ్యం, పాఠశాల విద్య తదితర అంశాలే అజెండాగా సాగిన ఓ భేటీని బహిష్కరించడం వల్ల రాష్ట్రాలకూ, ప్రజానీకానికే నష్టం. ఆ సంగతి రాష్ట్రాలు గుర్తించాలి. బహిష్కరణను తప్పుబడుతున్న కేంద్ర పెద్దలు కూడా పరి స్థితి ఇంత దాకా ఎందుకు వచ్చిందో ఆత్మపరిశీలన చేసుకోవాలి. నీతి ఆయోగ్‌ను రద్దు చేసి, మునుపటి ప్రణాళికా సంఘమే మళ్ళీ తేవాలనే వాదన వినిపిస్తున్న వేళ వ్యవస్థాగతంగానూ, పని తీరులోనూ పాతుకున్న లోపాలను తక్షణం సవరించాలి. నిధులను సక్రమంగా, సమానంగా పంచడంలో కేంద్ర ఆర్థిక మంత్రి, బడ్జెట్లు విఫలమవుతున్న తీరును మాటలతో కొట్టిపారేస్తే సరిపోదు. పెద్దన్నగా అన్ని రాష్ట్రాలనూ కలుపుకొనిపోతేనే వికసిత భారత లక్ష్యం సిద్ధిస్తుంది. పన్నుల రూపంలో భారీగా కేంద్రానికి చేయందిస్తున్న ప్రతిపక్ష పాలిత రాష్ట్రాలూ ఇదే భారతావనిలో భాగమని గుర్తిస్తేనే అది కుదురుతుంది. అందుకు రాజకీయాలను మించిన విశాల దృష్టి అవసరం.

# ప్రకృతి శాపమా మన పాపమా



దేవతల రాజ్యంగా పేరుబడ్డ కేరళలోని సుందరమైన వయనాడ్ ప్రకృతి ఆగ్రహానికి గురై శ్మశాన స్థలిగా మారిన దృశ్యాలు చూస్తుంటే ఎవరికైనా భావోద్వేగం కలగకమానదు. జూలై 29 సోమవారం అర్ధరాత్రి దాటాక రెండు గంటల ప్రాంతంలో అందరూ ఆదమరిచి నిద్రిస్తున్న వేళ భారీ వాన, ఉరుము లేని పిడుగులా వరుసగా భారీయెత్తున కొండచరియలు విరిగి మీద పడడంతో కేరళ ఉత్తర ప్రాంతంలోని ఆ జిల్లా చిగురుటాకులా వణికిపోయింది. కళ్ళుపొడుచుకున్నా కనిపించని చీకటిలో, ఏం జరుగుతోందో తెలిసే లోపల ఇళ్ళు కూలిపోయాయి. నిలువెత్తు బురదలో మునిగి, గ్రామాలు తుడిచి పెట్టుకుపోయాయి. ఘటనాస్థలి నుంచి కొన్ని పదుల కిలోమీటర్ల వరకు మనుషులు కొట్టుకు పోయి, ఛిద్రమైన దేహాలతో శవాలై తేలారు. మృతుల సంఖ్య 150 దాటి అంతకంతకూ పెరుగుతున్న వేళ ఇటీవల కొన్నేళ్ళుగా కేరళలో ఆకస్మిక వరదలు, భూపతనాలు పెరిగిపోవడం పట్ల చర్చ మొదలైంది. ఈ విలయంలో ప్రకృతి శాపమెంత? పాలకుల పాపమెంత గమనిస్తే... గత ఏడేళ్ళలో దేశంలో అత్యధికంగా కొండచరియలు విరిగిపడింది కేరళలోనే! 2015 నుంచి 2022 మధ్య దేశవ్యాప్తంగా 3,782 ఘటనలు జరిగితే, వాటిలో 59.2 శాతం ఘటనలు ఒక్క మలయాళ సీమలోనే సంభవించాయి. 1961 - 2016 మధ్యతో పోలిస్తే, ఇప్పుడు ఏటా ఇలాంటి దుర్ఘటనలు, ప్రాణనష్టం అనూహ్యంగా పెరగడానికి అనేక కారణాలున్నాయి. ప్రకృతితో పాటు మనం కూడా దీనికి కారణమేనని నిపుణులు, శాస్త్రవేత్తలు తేల్చారు. ప్రపంచవ్యాప్తంగా వాతావర ణంలో వస్తున్న మార్పులూ దానికి వచ్చి చేరాయి. వాతావరణ మార్పుల వల్ల కేరళపై కమ్ముకుంటున్న క్యుములో నింబస్ మేఘాలు హఠాత్తుగా భారీ వర్షాలు కురిపిస్తున్నాయి. అసలు కేరళలో దాదాపు సగం... భౌగోళికంగా 20 డిగ్రీలకు మించిన ఏటవాలు భూముల ప్రాంతం. అందువల్ల నేలకోత, కొండచరియలు విరిగిపడడం ఎక్కువే! దానికి తోడు కొండరాళ్ళను పట్టి ఉంచే మట్టి వదు లుగా మారి, ముప్పు పెరుగుతోంది. వాలుభూముల్లో భారీగా వానలు వస్తే, పై మట్టి బాగా వదు లైపోయి, కొండచరియలు పతనమై ప్రాణాంతకమవుతాయి. వయనాడ్‌లో ఇప్పుడు జరిగింది అదే! వయనాడ్ జిల్లాలో చిన్న పట్నమైన ముండక్కాయ్ లాంటి వాటి పరిస్థితి మరీ ఘోరం. కొండచరియలు విరిగిపడిన ఘటనల నుంచి గత నాలుగు దశాబ్దాల్లో రెండుసార్లు (1984లో, 2019లో) ప్రాణనష్టం, ఆస్తినష్టంతో బయటపడ్డ ఆ పట్నం తాజా విలయంలో పూర్తిగా తుడిచిపెట్టుకుపోయింది. దాన్ని బట్టి తాజా విలయం ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. 400 మందికి పైగా మరణానికి కారణమైన 2018 నాటి కేరళ వరదల తర్వాత అత్యంత దురదృష్టకరమైన విపత్తు ఇది. నిజానికి, తుపానులు, అధిక వర్షపాతం, భూకంపం లాంటి ప్రకృతి విపత్తులకు సంబంధించి ప్రమాద హెచ్చరిక వ్యవస్థలు ఎవరికైనా కీలకం. అనేక ఇతర దేశాలతో పోలిస్తే మన దేశంలోఅందుకు అత్యాధునిక వ్యవస్థలు ఉన్నాయని కేంద్ర సర్కారు చెబుతోంది. అంతెందుకు... అధిక వర్షపాతం గురించి కేరళను అప్రమత్తం చేస్తూ, వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడడానికి వారం రోజుల ముందే జూలై 23న ముందస్తు హెచ్చరిక చేశామంటోంది. కేరళ సర్కార్ మాత్రం ప్రమాద స్థాయి తక్కువైన ఆరెంజ్ ఎలర్ట్ మాత్రమే తమకు అందిందని అంటోంది. రాజకీయాలు, పరస్పర నిందారోపణలు పక్కనపెడితే... కేరళ సహా పడమటి కనుమలు వ్యాపించిన ప్రాంతమంతటా ఇలాంటి ప్రమాదాలు పొంచివున్నాయని కొన్నేళ్ళుగా నిపుణులు గగ్గోలు పెడుతున్నారు. 2011లోనే కేంద్రం పడమటి కనుమల పరిరక్షణకై పర్యావరణవేత్త మాధవ్ గాడ్గిల్ సారథ్యంలో నిపుణుల కమిటీ వేసింది. అరుదైన జీవజాలానికి ఆవాసమైన దట్టమైన అరణ్యా లున్నందు వల్ల గుజరాత్, మహారాష్ట్ర, కర్ణాటక, గోవా, కేరళలకు విస్తరించిన పడమటి కనుమల్లో 75 శాతం మేర ప్రాంతాన్ని పర్యావరణరీత్యా సున్నితమైనదిగా ప్రకటించాలని కమిటీ సిఫార్సు చేసింది. గాడ్గిల్ కమిటీ నివేదిక ఇచ్చి 13 ఏళ్ళవుతున్నా కేరళ సహా ప్రభుత్వాలేవీ ఆ సిఫార్సుల్ని పాటించలేదు. అదేమంటే, సిఫార్సులు కఠినంగా ఉన్నాయనీ, అభివృద్ధికీ, జీవనోపాధికీ నష్టం చేస్తాయనీ సాకులు చెబుతున్నాయి. పైగా, అభివృద్ధి రేసులో పడి కొండల్ని తొలిచి, భారీ నిర్మాణాలకు దిగాయి. జలవిద్యుత్ కేంద్రాలు చేపట్టాయి. కేరళలో హోటళ్ళు, టూరిస్ట్ రిసార్ట్‌లు, అక్రమ తవ్వకాలకైతేఅంతే లేదు. సున్నిత పర్యావరణ ప్రాంతాల్లోని ఈ తప్పుడు అభివృద్ధి నమూనాను ఇకనైనా మార్చు కోకపోతే కష్టం. కేరళ, తమిళనాడు, కర్ణాటక - మూడు రాష్ట్రాలకూ కూడలిలో వయనాడ్ అందమైన పర్యాటక ప్రాంతమన్నది నిజమే. దేశదేశాల నుంచి వచ్చే పర్యాటకులకు అనువుగా వసతులు పెంచి, పర్యా టక ఆర్థిక వ్యవస్థను పెంపొందించాలన్న ఆకాంక్షా సహజమే. కానీ, పర్యావరణ రీత్యా అత్యంత సున్నితమైన ప్రాంతంలో ఇష్టారీతిన నిర్మాణాలు చేపట్టి, యథేచ్ఛగా ప్రకృతి విధ్వంసం సాగిస్తే అది మొదటికే మోసమన్న ఇంగితం లేకుంటే ఎలా? ప్రకృతితో సహజీవనం మరిచి, ఇటు చట్టబద్ధంగానూ, అటు చట్టవిరుద్ధంగానూ గనుల తవ్వకాలను అనుమతిస్తే అన్ని రకాలుగా విలయమే తప్ప వికాసం జరుగుతుందా మనుషుల భద్రత కన్నా మాయదారి వ్యాపారం ఎక్కువా? అందుకే, ఒక్క మాటలో వయనాడ్ విలయం కేవలం ప్రకృతి సృష్టించినది కాదు. మనుషుల దురాశకు ఫలితం. అభి వృద్ధి పేరిట మనం సాగిస్తున్న ప్రకృతి వినాశనం తాలూకు విపరిణామం. మనిషి తన పరిధి, పరి మితి గుర్తెరిగి ప్రవర్తించకపోతే, మనుగడకే ముప్పని చెప్పే నిష్ఠురసత్యం. బాధ్యులమైన అందరం ఇకనైనా కళ్ళు తెరవాలి. ప్రకృతి పునరుజ్జీవనానికి ఆగి ఆలోచించాలి. వయనాడ్ నేర్పే పాఠం అదే!